REGD. NO. A. 18 విడిప్రతి 0-20 న. పై. శుక్రవారం 9-11-62

విముక్తి

సంస్థాపకులు : నెలూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 45

సిక్కిమ్‌మీద చైనా కన్ను! చుంబీలోయలో చైనా సైన్యాలు!

హిమాలయ పర్వతరాజ్యాలలో వారసైన సిక్కింపైనుండి చైనా కన్నువేసింది. ఇండియా, హిమాలయ రాజ్యాలను విడదీయాలని చైనా జేసిన ప్రయత్నాలు విఫలమైనవి. సిక్కిం మహారాజా, ప్రస్తుత వివాదంలో, ఇండియాను బలపరచడంతో చైనాకు కవమెక్కినట్లున్నది. సిక్కింపై దాడికి నాన్నాచా ప్రయత్నంగా, హఠాత్తుగా సిక్కింల మధ్యగల చుంబీలోయలో ఒక డివిజనుకు పైగా సేనలను చైనా నమీకరించివుంది. సిక్కిం నరిహద్దులదుట్టూ చైనా సైనికులు కందకాలు త్రవ్వుతున్నారు.

యుద్ధ రంగం

చుసూల్‌పై దాడికి చైనా సమాయత్తం

యుద్ధంలో ప్రప్రథమంగా హతమయ్యేది "సత్యము" అంటారు పెద్దలు. భారతదేశంపై పెద్దపెట్టున దండయాత్ర జరిపి, వేలాది రదరపు మైళ్ళ భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుంటూ, నరిహద్దులలో తమ సైనికులపై భారత సైనికులు పిరంగి కాల్పులు జరిపారంటూ, ఆత్మరక్షణార్థై చైనా సైనికులు ఎదురు కాల్పులు జరుపవలసివస్తున్నదని, చైనా భూభాగంపై క్రొత్తగా దాడిచేసేందుకు భారత సైన్యాలమ చినూల్ ప్రాంతంలో నమీకరిస్తున్నదని చైనా మనకు నిరసన తెలియజేయడం ఆశ్చర్యకరం! ఇంతకంటే అనత్యము వేరొకటుంటుందా? చైనాప్రచారం వివేతంగా వుంటున్నది.

ఈవారం యుద్ధపరిస్థితిని నమీక్షిస్తే, చైనా తప్పుడుప్రచారానికి, వాస్తవపరిస్థితికి పొక్కడా నంబంధంలేదు. చైనాప్రభుత్వ నాయకులకంటే గోబెల్స్ (ఈ యస హిట్లర్ ప్రభుత్వంలో నమాచారశాఖామాత్యులుగావుంటూ అబద్ధాలు వల్లించడంలో చరిత్రప్రసిద్ధి పొందాడు) మేలని పిస్తున్నాడు.

సిపారంగం

సిపా రంగంలో, బ్రహ్మపుత్ర ఉపనది మైన లోహిట్ నదికి పశ్చిమ దిశన, సిపాలో తూర్పు దివరన వాలాంగ్ పరినరాలలోను భారత గస్తీదళాలకి చైనా సైనికులమధ్య ఘర్షణలు జరిగాయి. సిపాలోని నుబన్సరీ డివిజన్‌లోకూడ — అంటే మెక్‌మోహన్ రేఖకి పది లేక పండ్రెండు మైళ్లు దక్షిణంగావున్న ప్రదేశంలోకూడ ఉభయదేశాల సైనికులమధ్య ఘర్షణ జరిగింది. వాలాంగ్‌వద్ద పెద్దపెట్టున చైనా సేనల నమీకరణ జరుగుతున్నది.

మొత్తం మీదనిపారంగంలో క్రొత్తభారత స్థావరాలు శత్రుపక్షం కాలేదుకానియుద్ధపరిస్థితిలోని ప్రస్తుత మంచికొడిని చేజిక్కిన స్థావరాలను నుస్థిరపరచుకొనుటకు, సేనల నమీకరణకు చైనా బాగా వుపయోగించుకుంటున్నది. తవాంగ్‌ను తమ ముఖ్య సైనిక కేంద్రంగా వుంచుకొని, కామాక్ర మించుకున్న భారత భూభాగాన్ని పదిలపరచుకోవటానికి, తవాంగ్‌కు అదనపు సైనిక బలాలను రప్పిస్తున్నారు. కందకాలు త్రవ్వుతున్నారు. తమకు లొంగని ఆ ప్రాంతపు కొండజాతి ప్రజలు మోంపాస్‌ను నానావస్థల పాల్జేస్తున్నారట.

నేపారంగంలో తవాంగ్, వాలాంగ్ మధ్య మెక్‌మాహన్ రేఖకు నమంగా ఒక దుర్భేద్యమైన రక్షణశ్రేణిని నిర్మించుకోవాలని చైనా వ్యూహంగా కనుపిస్తున్నది. సిపాలో భారత సైన్యాలమ తరిమివేసి, కీలకమైన మధ్యప్రదేశమును చేజిక్కించుకోవాలని చినా ప్రయత్నంగా దోతకమొన్నది. ఈ ప్రయత్నాలను వమ్ముచేయుటకే భారతసైన్యాలు సిపారంగంలో ధైర్యంగా పోరాడుతూ, చైనా సేనలను ఢక్కికొక్కిరిబిక్కిరి చేస్తున్నవి.

—కొరవ 5 వ కేజీలా

పెకింగ్ భక్తుల అరెస్టులు

భారత కమ్యూనిస్టుపార్టీలో రణదివే యిత్యాది పెకింగ్ భక్తులు అరెస్టులు యింతటవైనా ప్రారంభం కావడం ముదావహం. దేశరక్షణ విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగానే వుందని, పై అరెస్టులు మాదిస్తున్నవి.

కమ్యూనిస్టుపార్టీలో బెంగాలు, బెంగాలు, అస్సామ్ రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీలు; ఆంధ్ర ప్రదేశ్‌లో నుందరయ్య వనవవున్నయ్యముకా, మద్రాసులో రామమూర్తి-కళ్యాణ నుందరంవర్గం, కేరళలో నంబూద్రిపాద్‌ముకా- మీరంతా పెకింగ్‌భక్తుల కోవకు చెందివున్నారు.

ఆంధ్రలో యిప్పటికప్పుడే కమ్యూనిస్టులు పండమాంగవళ్ళ పర్యంకు, చైనాఅనుకూల ప్రచారానికి పూనుకున్నారు. నుందరయ్య యీనెల 8 వ తేది నెల్లూరుపట్టి జిల్లాపార్టీ నాయకులకు అదేశాలిచ్చి పోయారట.

ఏది నింతవరకు ప్రభుత్వం తాకకుండడం ఆశ్చర్యకరం.

కేంద్ర మంత్రివర్గం నుండి కృష్ణమీనన్ రాజీనామా



భారత రాజకీయ రంగంలో కొన్నాళ్లుగా వివాదాస్పదంగా వుండిన, భారత రక్షణశాఖామంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఎట్టకేలకు తన మంత్రివర్గ నభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. శ్రీ మీనన్ రాజీనామాను అంగీకరించి, దేశంలోను, కాంగ్రెసుపార్టీలోను చెలరేగిన వివాదాన్ని నెహ్రూ నమంజసంచేయడం నంతోషింపదగిన విషయం. నెహ్రూ ఎంతటి ప్రజాస్వామ్యవాది అనేది, యీ విషయంలో ప్రజాభిప్రాయానికి ఆయన తలొగ్గడమే రుజువుపరిచింది.

శ్రీ మీనన్ రాజీనామా యివ్వాలని దేశంలోని స్వతంత్ర, ప్ర. సో. పార్టీలు, జనసంఘం ప్రధానంగా కోరాయి. మీనన్ రాజీనామా యిచ్చేట్లుచేసే కాము ంచి అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వానికి సాయపడకామని స్వతంత్రపార్టీ పదత్తు విదించింది. ప్రతిపక్షాల వ్యతిరేకతతోడు, పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యవర్గం కూడా మీనన్ రాజీనామాను కోరడంతో, యిష్టా ఒక్కిడి చేయడం అయినకు యిష్టం లేకపోయినా, మీనన్‌చేత నెహ్రూ రాజీనామాయిప్పించడం మీనుటా గత్యంతరం లేకపోయింది.

పార్టీ కార్యవర్గ నమావేశంలో శ్రీమీనన్ ప్రతిభాదిశేషాలను శ్రీ నెహ్రూ నమర్థించడాన్ని వ్యంగ్యంగా నివగించుకున్నారట. నెహ్రూ అభిప్రాయాన్ని తనపార్టీనభ్యులే అయినముందే ప్రశ్నించడం, కాంగ్రెస్ పార్టీ చరిత్రలో, నెహ్రూజీవితంలో యిదే ప్రథమం!

—కొరవ 8 వ కేజీలా

భారత్‌నుసమర్థిస్తున్న ప్రపంచప్రజానీకం

తటస్థుల వైఖరిలో మార్పు:రష్యా, బల్గేరియాల ధర్మోపదేశాలు

గత 28 రోజుల ప్రపంచంలోని వివిధ రాజ్యాల అధిపతులకు, చైనా దురాక్రమణ వల్ల భారతదేశానికి, ప్రపంచ శాంతికి వీర్పడిన ప్రమాదాన్ని వివరిస్తూ, యీ నంచర్యంలో ఇండియాకు అయాదేశాల సానుభూతిని, నహాయాన్ని అభ్యర్థిస్తూ భారత ప్రధానిజేసిన విజ్ఞప్తి అమోఘంగా పని జేసింది. ఇప్పటివరకు నలభైదేశాలు, చైనా దురాక్రమణను ఖండిస్తూ, భారతదేశంపట్ల సానుభూతిని ప్రదర్శించాయి. చైనా దురాక్రమణను బహిరంగంగా ! నమర్థించిన రాజ్యం ఒక్క అల్బేనియామాత్రమే. నెహ్రూ విజ్ఞప్తికి నమాధానాలు యించాల అందవలసివున్నాయి. మొత్తం ప్రపంచ ప్రజాభిప్రాయం భారతదేశంవైపు వుండడం వంతోషకరమైన విషయం.

బరోపాలో కమ్యూనిస్టు రాజ్యమైన యుగోస్లావియాకూడ భారతదేశంపట్ల సానుభూతి ప్రదర్శించడం విశేషం. ఇటలీ, ఫ్రాన్సు, నెదర్లాండ్సు వగైరా బరోపా రాజ్యాలు చైనా దురాక్రమణను నిరసించి, భారతదేశాన్ని బలపరచాయి. ప్రైనిక నహాయాన్నానగుటకు ఫ్రాన్సు తనసంసిద్ధతను గూడ ప్రదర్శించింది.

ఇరాక్, ఇరాన్, టర్కీ, గ్రీస్‌లుకూడ భారతదేశాన్నే నమర్థించాయి. తన పత్రిక స్వాత్ర మధ్యవర్తిత్వ ప్రతిపాదనలను చైనా తిరన్కరించడంతో, నాటో రాజ్యాధిపత్యంగల బర్మ అరబ్ రిపబ్లిక్‌గూడ, చైనా దురాక్రమణను నిరసించి, భారతదేశంపక్షం వహించింది.

తటస్థరాజ్యము, భారతదేశానికి మిత్రదేశాలలో ఒకటైన సిలోన్‌మాత్రం, మధ్యవర్తిత్వంపేరుతో గోడమీదిపిల్లి వాటంగా వుంటూ, శాంతివం వల్లించడం ఆశ్చర్యకరంగావుంది. ఇక బర్మా, ఇండోనేషియా రాజ్యాధిపతులు ఇవ్వటివరకు నోరుమెదపలేదు. ఇండోనేషియా కమ్యూనిస్టు నాయకుడు, భారతదేశానికి మిగ్ విమానాల సరఫరాను రష్యా ఆపివేసినందుకు నంతోషము ప్రకటించేవరకువెళ్లాడంటే, కమ్యూనిస్టుల మద్దతుతో అధికారంనెరపే సోకర్నో రాజ్యాధిపతిగాగల ఇండోనేషియా మద్దతు పనకు లభించడం దుర్లభంకావచ్చు.

కాని జపాను, ఆస్ట్రేలియారాజ్యాలు మాత్రం చైనాదురాక్రమణను నిరసిస్తూ, భారతదేశంపక్షం వహించడం నంతోషింపదగినవిషయం.

—కొరవ 8 వ కేజీలా

మాతృదేశ రక్షణకు మహత్తర ప్రజోద్యమం

ఇదెటూ దీర్ఘకాలయుద్ధమూ, భారత భూమిమీదనే కమ్యూనిజం రాపడమో ప్రతిరడమో తేలవలసిన పోరాటంకాబట్టి భారతప్రభుత్వంకూడ నుదీర్ఘయుద్ధానికే నమాయత్తమౌతున్నది. దేశంలోని మానవబలాన్ని, ఆర్థికవనరులను యుద్ధానికి వినియోగించుకునేనిమిత్తం ప్రభుత్వం శీఘ్రంగా కృషిజేస్తున్నది.

ఈవారంలో దిల్లీలో నమావేశమైన జాతీయాభివృద్ధిమండలికూడ, ప్రస్తుత దేశరక్షణావసరాలకు అనుగుణంగా తృతీయ ప్రణాళికను మార్చుజేసికొనుటకు నిశ్చయించినది. వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలకు నంబంధించి ప్రణాళికలో పదింపువుండవచ్చు. సాంఘికాభివృద్ధి, నమాజాభివృద్ధిశాఖల విషయంలో ప్రణాళికాల్యాలను మార్చుజేయవలదారు.

వ్యావసాయిక, పారిశ్రామిక వస్తువుల, జీవితావసరవస్తువుల ధరలను పెరగనీయకుండా అదువులోపెట్టే చర్యలనుగురించి కూడ జాతీయాభివృద్ధిమండలిలో నిర్ణయం జరిగింది.

జాతీయ రక్షణమండలి ఏర్పాటు

ప్రస్తుత అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనడానికిగాను ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షతన ముప్పదిమంది నభ్యులతో ఉన్నతాధికార జాతీయ రక్షణమండలి ఏర్పాటుజేయబడింది. దేశరక్షణకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధవిషయాలపై కేంద్రప్రభుత్వానికి ఈమండలి తగు నలహాలు యిస్తుంది. ఇది అధికార, అనధికారనభ్యులతో కూడిన నంఘము. ప్రభుత్వంతరపున అసాధారణ

—కొరవ 8-వ కేజీలా

గ్రాము : భారత్ * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

★ రెడ్డీస్ కాఫీపొడి

★ భారత్ వక్కపొడి

పేరు – ప్రఖ్యాతి చెందినవి.

: విక్రేతలు :

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డికంపెనీ

ట్రంకురోడ్డు—కావలి

జమీన్‌రైతు

శ్రీ శుభకృత్ కార్తీక శుద్ధ ద్వాదశి
శుక్రవారం 9-11-1962

అపద్ధర్మ తీర్మానం

భారత కమ్యూనిస్టుపార్టీ ఎట్టకేలకు చైనా దురాక్రమణను ఖండిస్తూ తీర్మానించడం సంతోషమేకాని జ్ఞానోదయమై మనస్ఫూర్తిగాచేసిందా లేక అపద్ధర్మంగా జేసిందా అనేది ముఖ్యంగా పరిశీలింపదగియుంది.

మన భూభాగాన్ని దాదాపు 14 వేల మైళ్ళ పర్యంతం చైనా కబళించినా చైనా దుర్మార్గమును ఖండించేధైర్యం లేకనో, లేక దుర్బుద్ధితోనో, దురాక్రమణదారునితో సరిహద్దుతగాదాను శాంతియుతంగా, సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలని భారత కమ్యూనిస్టులు ధర్మపన్నాలు పల్కుతూవచ్చారు. కాని భారత దేశంపై పెద్దపెట్టున చైనాజరిపిన దండయాత్ర కారణంగా భారతజాతి అంతా ఒక్కటై నిలవడంతో భయపడి, పరిస్థితుల ప్రాబల్యంవల్ల మన కమ్యూనిస్టులు, పై నిరసనతీర్మానం జేశారేకాని వారి దుర్బుద్ధి మార్చుకుని, జ్ఞానోదయమై చేసినదిగాదనే అనుమానాలు లేకపోలేదు. దురాక్రమణ ప్రారంభమై నాల్గయిదేండ్లు జరిగినా, యింతకాలం చైనాచర్యను ఖండించలేక నీళ్ళునములుతూ, గోడమీదిపిల్లి వాటంగా మన కమ్యూనిస్టులాడిన దొబూచులాటనుయెవ్వరూ మరచిపోరు.

తీర్మానాన్ని బాగాపరిశీలిస్తే మన కమ్యూనిస్టుల విద్రోహబుద్ధి బాగా వెల్లడైపోతుంది. ఈశాన్యసరిహద్దులో మెక్‌మాహన్‌రేఖను అతిక్రమించి నందుకు చైనాదురాక్రమణను భారత కమ్యూనిస్టుపార్టీ ఖండించినదే కాని పశ్చిమోత్తర సరిహద్దులో లడక్‌లో పూర్వమాక్రమించిన మొత్తం14వేల చ. మైళ్ళ విషయంగాని, యిటీవల దండయాత్ర జరిపి యింకా కొన్ని వేల చ. మైళ్ల భారతభూభాగాన్ని ఆక్రమించుకున్న విషయమైగాని కమ్యూనిస్టుపార్టీ తీర్మానంలో పల్లెత్తుమాట కనుపించకపోవడం ఆశ్చర్యకరం. చైనా దండయాత్ర, ఆసియా రాజ్యాల స్నేహసౌహార్దాలకు, సామ్రాజ్యవాద వ్యతిరేక, అమెరికా వ్యతిరేక పోరాటానికి విఘాతం కలిగించిందనే ఆందోళన; దబ్బిచ్చి ఆయుధాలు కొనుగోలుజేసుకోవాలని భారతప్రభుత్వానికి సలహా; యుద్ధం వల్ల బీదప్రజలపై అదనపుభారం పడుతుందనే మొసలికన్నీరు కార్చు డంగురించిమాత్రమేతీర్మానంలో అవేదన వ్యక్తమౌతున్నదేకాని, భారత స్వాతంత్రానికి, భారత సార్వభౌమాధికారానికి కలిగినప్రమాదంగురించి భారత కమ్యూనిస్టుపార్టీకి ఏమసుట్టి సట్టుగూడ కనుపించడం లేదు.

ప్రావదా, ఇజ్వెస్టియా వంటి రష్యా పత్రికల ప్రబోధాలు, మాస్కో ఆదేశాలు భారత కమ్యూనిస్టులకు బాగా వంటబట్టినట్లున్నవి. "జాతియాభిమానులు" గాకుండా "అంతర్జాతీయ వాదులు" కమ్మనీ; "విదేశీగుత్త పెట్టుబడితో తమ భవిశ్యాన్ని" ముడిపెట్టియున్న "భారతదేశంలో గల కొందరు అభివృద్ధి నిరోధకుల". "సామ్రాజ్యవాదుల" పన్నాగాలను దెబ్బతీయాలని భారతకమ్యూనిస్టులకు మాస్కోయిచ్చిన ఆదేశము. రష్యా పత్రికల ప్రబోధాలు, భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తీర్మానంలో బాగా ప్రతిబింబించాయి. మద్రాసు బహిరంగసభలో మాట్లాడుతూ, అంతర్జాతీయ వాదులుగా వుంటున్నందుకు భారత కమ్యూనిస్టులు గర్విస్తున్నారని ప్రముఖ కమ్యూనిస్టునాయకుడు శ్రీ మోహనకుమారమంగళం జేసిన ప్రసంగంగూడ యీ సందర్భంలో గమనింపదగియున్నది.

భారత కమ్యూనిస్టుపార్టీ చైనా దురాక్రమణ నిరసన తీర్మానమును మనస్ఫూర్తిగా చేసినది కాదని తోస్తున్నది. అసలు కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితిలో అధికసంఖ్య స్థానాలను కేరళ, బెంగాలు, అంధ్రప్రదేశ్, పంజాబురాష్ట్రాల కమ్యూనిస్టులే ఆక్రమించుకొని కూర్చున్నారు. పార్టీ నాయకత్వంగూడా పై నాల్గురాష్ట్రాలవారిదే వారిలో ప్రముఖులు– సుందరయ్య, జ్యోతివాసు, కోనార్ సుర్జిత్‌సింగ్ ప్రభృతులు అగ్రనాయకత్వానికి రాజీనామాలివ్వడంజూస్తే, భారత కమ్యూనిస్టుపార్టీలో "పెకింగ్ దేశభక్తుల"దే పైచేయిగా వున్నట్లు కనుపిస్తున్నది. తీర్మానానికి ఓటుజేసిన వారేమి, గైర్‌హాజరైన వారంతా బెంగాలు, పంజాబు, అంధ్ర కమ్యూనిస్టునాయకులుగావడం గమనార్హం.

ప్రధానంగా చైనాతో మనం సంప్రదింపులు ప్రారంభించుటకు మన ప్రతిష్ఠ, జాతిగౌరవం అడ్డు రాకూడదనేది మనదేశంలోని పెకింగ్ దేశభక్తులవాదం. ఆస్సామ్‌రాష్ట్రం, మనదేశంలో మరొక "యినాన్" (కొమింటాంగ్‌చైనాకు పోటీగా చైనా కమ్యూనిస్టులు యేర్పరచిన పోటీ ప్రభుత్వం) కాగలదనీ, దానిని స్థావరంగా పెట్టుకొని మిగతా భారత దేశాన్ని ఆక్రమించాలనే భ్రమలు, కాదు, మన కమ్యూనిస్టునాయకుల వ్యూహాలుగూడ లేకపోలేదు. వీటన్నింటిదృష్ట్యా కమ్యూనిస్టులను అనుమానించవలసి వస్తున్నది. దేశరక్షణదృష్ట్యా అనుమానించకతీరదు. చూచి, ప్రజలకోపాగ్నికి ఆహుతై పోకూడదనే భయంతోనే భారతకమ్యూనిస్టుపార్టీ అపద్ధర్మంగా జేసినతీర్మానమేగాని నిజాయితీగా జేయబడినది మాత్రం కాదనేది స్పష్టం.

చైనాయుద్ధం: మనకర్తవ్యం
ధర్మము మనపక్షే; అంతిమవిజయం మనదే

అమెరికా ఇంగ్లండుల పరిపూర్ణ సానుభూతి సహకారాలు

ఈయుద్ధంలో దేవునిదృష్టవలన మొదటి నుండి మనరక్ష, సఖాలలోపాటు వంచుకొంటు మన దేశాభివృద్ధికి అప్పుపొప్పులను అందిస్తూ మనమూడు పంచవర్ష ప్రణాళికలకు సుమారు 5000 కోట్ల ద్రవ్యాన్ని ఇంతవరకు సులభమైన షరతులతో ఇచ్చిన అమెరికా, ఇంగ్లండు, పడమటి జర్మని, కెనడా, ఆస్ట్రేలియా, జపాను, ఫ్రాన్సు, రష్యా వంటి దిగ్గజములు, హాలండు, బెల్జియం, ఇటలీవంటి దేశాలు మనకు ఎంతో అండగానున్నవి. వీనిలో ఒక్క అమెరికామాత్రమే 1951 నుండి 1-10-60 వరకు 1751 కోట్లను అప్పుగా మనకు ఇచ్చింది. ఇటీవల రెండుసంవత్సరాలలో 550కోట్లకు పైగానేఅనగామొత్తం2300కోట్ల వరకు అదుకొన్నట్లే. అంతేకాక మనకు ఎంతైనా సహాయపడతానని నిన్న మొన్ననే మాటయిచ్చింది. ఇంగ్లండు మనకోరికపైన అవసరమైన ఆయుధాలను మొన్నటినుండి పంపుతున్నది. ముమ్మరంకాబోతుండేమన చీనా యుద్ధంలో మనకు రక్షణ పరికరాలకు వీమాత్రం కొరవడుతుండదని, పైదేశాలన్నీ స్పష్టపరచినవి. చీనాకు అట్టి సహకులు లేనేలేవు.

మన యుద్ధప్రయత్నాలు

యుద్ధప్రయత్నంలో మనంకూడ వెనుకబడియుండలేదు. స్వరాజ్యపు లాభాలను ప్రజలకు అందించుటకై పైన వివరించిన అప్పుమొత్తాలను బ్రహ్మాండమైన నాగార్జునసాగరు, దామోదర్, భాక్రానంగల్, హిరాకుడ్ నీటిప్రాజెక్టులమీద; రావూరుకేలా, భిలాయి, దుర్గాపూరు, టాటానగర్ ఉక్కుమిల్లులమీద; చిత్తరంజన్, పెరంబూరు వంటి రైళ్లఉత్పత్తి కార్ఖానాలమీద; హిందూస్తాన్ మెషీన్‌టూల్సు, విమానఫ్యాక్టరీవంటి యంత్ర ఉత్పత్తి ఫ్యాక్టరీలమీద వెచ్చించాము. వందకుమించిన నివేలీవంటి క్రొత్తపరిశ్రమలను స్థాపించాము. వ్యవసాయాన్ని, వ్యాపారాన్ని 20 లేక 30 రెంతలు వృద్ధికి తెచ్చాము. ఉక్కుఫ్యాక్టరీలను నోచుకోని ఏ దేశమైనా నరే యుద్ధపరికరములకు పరాయిదేశాలపైననే అధారపడవలసియుంటుంది.

అంతమాత్రాన యుద్ధసంరక్షణ ప్రయత్నాన్ని మనం సడలించనేలేదు. యుద్ధమేఘాలు భారతగగనాన్ని అవరించుటకు ముందు మనప్రభుత్వము సైనిక, నావికా, విమాన యుద్ధదళాలకై వెచ్చించినమొత్తాలు యివి–

1960-61	164 కోట్లు
1961-62	262 ,,
1962-63	320 ,,

ఇందులో విదేశాయిచ్చే పెన్షన్లు చేరలేదు. పాలీనా సైనికులతీరాలకు, పెన్షన్లకే 156 కోట్లు వ్యయమగుతున్నది. ఈ సరుమ మొత్తం యుద్ధవ్యయం రెండు, మూడింతలకుకూడ పెరుగుతున్నది. ఇండియాప్రభుత్వపు 1962-63 సం॥ వరంబడిమైన 1320 4/5 కోట్లలో (1381½ కోట్లవరకు పెరగవచ్చునని అంచనా) దాదాపు నాలుగవవంతుకు పైననే యుద్ధవ్యయానికి మనప్రభుత్వం వినియోగించు చుండుట తృణీకరించదగినదికాదు.

అమెరికాలోని లాక్‌హీడ్‌కంపెనీ తయారుజేసే స్టార్ యుద్ధవిమానాలను ఒక్కొకదాన్ని 75 లక్షలవంతున పెట్టి కొనలేక, రష్యా యం. జి. జి. విమానాలను 66½ లక్షల ఖరీదుకు బేరమాడినాము. రష్యా మొదట మనకు ఛీటిని అమ్మడానికి ఒప్పుకొని నౌలకిందట మాట తప్పింది. ఈ విమానాలు మనకులేవని తెలుసుకొన్న చీనా తక్షణమే దండయాత్రను సాగించింది. జతమైన 'స్టార్'లను అమెరికాదేశమే మనకు ఇవ్వగలదు.

మనదేశద్రోహులు

మనదేశ సౌభాగ్యాన్ని పెంపుచేసుకొనుచున్నామనే ఓర్వలేనితనము, తనజనము దినవస్తులు వండుకొంటున్నారనే అక్కసము, రష్యా తన్ను తలదన్ని ప్రపంచ

2
శ్రీ వెన్నెలకంటి
రాఘవయ్య

ప్రముఖదేశాలలో అమెరికాకు సరిదిద్దిగా నిలుచున్నదే అన్న ద్వేషభావము, 70 కోట్ల మంది జనాన్ని పోషించి సంతోషపెట్టలేక పోయినందువల్ల కలిగిన క్రోధము, దినాల్ల గడిచేకొద్దీ హెచ్చుగా చీనాప్రజల్లో ఖము లుతున్న అశాంతి, చీనాను మనపైకి రెచ్చగొట్టినవి. క్రొత్తవిజయాలను సంపాదించినందువల్ల తన ప్రతిష్ఠ హెచ్చగలదని ఈ అశాంతి తగ్గగలదని మావు అశించాడు. చీనికితోడు మనదేశపు రాజకీయనాయకుల స్వార్థపరత్వము కాంగ్రెస్ పార్టీలలోని ముఠాతగాదములు, విద్యావంతులలో నానాటికి పెరుగుచుండిన జవాబు దారిలేని అల్లరితనము, కేంద్ర రాష్ట్రప్రభుత్వాల బలహీనత, ఉద్యోగుల ఉదాసీనత, కమ్యూనిస్టు కుతంత్రాలకు ఎరయైన విద్యార్థుల, కార్మికుల, రేవుకూలీల, రైలుకార్మికుల, ప్రభుత్వ నౌకరుల, ఉపాధ్యాయుల, ఎడతెగని సమ్మెపరంపరలుమనబలహీనతను చీనాకు స్పష్టపరచినవి. ఇది ఇట్లు ఉండగా వేయి సంవత్సరాలక్రితం పేరుబడ్డ దేశద్రోహి జయచంద్రుని తరువాత జరుగనట్టి విపరీతమైన లజ్జాకరమైన సంఘటన దేశములో జరిగింది. 1962 ఎన్నికలలో కేవలం స్వలాభంకొరకు ద్రవ్యార్జనకొరకు ప్రజలలో రొయింపుబడ్డ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు కొందరు ధనాన్నేకాక తమ ఇలాకా ఓట్లను మన ప్రత్యక్షవిరోధులైన కమ్యూనిస్టు అభ్యర్థులకిప్పించి వారినహాయముతో శాసనసభలకు, పార్లమెంటుకు గెలుపగలిగారు. ఈ పార్టీద్రోహము, దేశద్రోహము, మాతృద్రోహము జరిగినప్పటినుండి ప్రభుత్వాన్ని నడుపుతుండిన పార్టీ బలహీనత మనదేశంలోని చీనాశక్తులవల్ల ఎప్పటికప్పుడు చీనాకు తెలిసిపోయింది. చీనా కండ్లలో మనం గడ్డిపరకవలె కనువట్టాము. ఇట్టిస్థితిలో చీనా మనపైకి దుమికిందంటే విచిత్రమేమి?

ఈ ద్రోహపు లాబాదీ అంధ్రదేశపు అన్నిజిల్లాలలోను జరిగినది. ఉపద్రవకరమైన విపత్తు మనలను ఎదుర్కొన్నది. ప్రజలు వెంటనే విజృంభించి ఈ ద్రోహులను అదుపులో పెట్టకుంటే పరిస్థితులు విషమించగలవు. తపోధనుడు గాంధిమహాత్ముడు, లక్షలకొలది త్యాగశీలురు రక్తాన్ని చింది, స్వరాజ్యాన్ని సంపాదించిచింది ఇటువంటి ఘాతకులు అమ్ముకొని సొమ్ముచేసుకొనుటకుకాదు.

వెనక్కుతగ్గుట తప్పుకాదు

మనసేనలు నాలుగైమదోట్ల కొద్దిగా వెనక్కుతగ్గినందుకు ఆందోళన పడనవసరమెంతయులేదు. ఈ కాలపు యుద్ధాలు అస్త్రశస్త్రాలతో జరుగుచుండిన కురుక్షేత్ర యుద్ధంవంటివికావు. వంద సంవత్సరాల క్రిందట నెపోలియనుబంటికి 20 సంవత్సరాలక్రిందట హిట్లరుబంటికి తాళలేని రష్యా సేనలు 1500 మైళ్లవరకు వెనక్కుతగ్గి, తరువాత శత్రువును రూపుమాపినవి. ఇట్లే రెండవ ప్రపంచయుద్ధంలో ఇంగ్లీషు, ఫ్రెంచి, అమెరికను సేనలుకూడ డన్‌కర్కువరకు తగ్గి ఏమ్మట విజృంభించి

—తరవ 7-వ పేజీలో

కవిరాజ్ యస్. యస్. సేన్ వారి

వాసకామృత

శ్వాసకోశములపై బహుచక్కగా పనిచేసి, మంచి గుణము నిచ్చును. కఫమును సులభంగా ఉమ్మివేయుటద్వారా, శ్వాసకోశములను పరిశుభ్రపరచును. ఊపిరితిత్తులకు బలమునిచ్చును. పడిశెము అపాదించకుండా చేయును. జలుబు, దగ్గు, రొమ్మువడిశెము, శ్వాసకోశములకు సంబంధించి దీర్ఘకాల పీడన వ్యాధులకు అత్యంతోపయోగకారి.

అమృతవల్లి కషాయం

మహాద్భుతమైన రక్తపుష్టి ఔషధము. పాండవ, వాతరోగములకు, చర్మవ్యాధులకు, ఆరోగ్యమును కోలుకొనువారికి, అన్ని రకాల అశక్తతలకు పేరుగాంచిన మందు. దీనిలో వ్రతిబొట్టు యొక్కవ రక్తాన్ని, బలకరమైన రక్తాన్ని వృద్ధిచేయును.

కస్తూరి కల్ప రసాయన

శ్రేష్ఠమైన కస్తూరితో తయారైన ఉత్తేజకరమైన ఔషధము. గుండెకు అమృతముగా బలమిచ్చు, జలుబు, గుండెదడ, శక్తిలేక పడిపోవుట వగైరా జబ్బులను దగ్గరకు రానీయదు.

కవిరాజ్ యస్. యస్. సేన్ అండ్ కంపెనీ

ప్రయివేటు లిమిటెడ్,

18/1 & 19, లోయర్ చిట్‌పూర్‌రోడ్డు . కలకత్తా-1.

హైదరాబాదు డివిజను డిస్ట్రిబ్యూటర్లు:-

మెస్సర్సు. చారియార్సు,

6997, రాజాముదలివీధి—సికందరాబాదు.

అంధ్ర ప్రాంతమునకు డిస్ట్రిబ్యూటర్లు:-

మెస్సర్సు. అక్మిఫోడ్ ఏజెన్సీస్,

పులిపాటివారివీధి —విజయవాడ-1.



* కలెక్టర్ల సవంబరు కార్యక్రమం
* పోట్లపూడి ఉపాధ్యాయుని హత్యానంతరణం
* ఘ్రాగుడు నిరోధానికి ఊటుకూరు ఆదర్శకృషి
* కనిగిరి కబుర్లు – వాగుపల్లెలో ఘ్రాతృహత్య
* సూళ్ళూరుపేట నిరసన సభ

నెల్లూరు జిల్లాకలెక్టరు శ్రీ యం. వి. కాజగోపాల్‌గారి వర్యటన కార్యక్రమం–

నవంబరు 9 తేది పా. 4 గం. కావలి ప్రయాణం; 10 కలిగిరి, పా. నెల్లూరు; 11 తేది గూడూరు; 12 తేది గూడూరు పం చా యి తీ ని మి తీ కార్యాలయం ఇన్‌స్పెక్షన్; 13 నెల్లూరురాక; 14 తోట పల్లిగూడూరు సమితివనుల వ రి శీ ల న, మధ్యాహ్నం ముత్తుకూరు, పా. నెల్లూరు; 15 పా. 4 గూడూరు ప్రయాణం; 16 సూళ్ళూరుపేట, రాత్రి గూ డూ రు; 17 గూడూరు.

* * *

జాయింటుకలెక్టరు శ్రీ యస్. ఆర్. శంకరణ్‌గారి నవంబరు కార్యక్రమం–

1, 2, 6, 11, 12, 18, 19, 24, 25, 26, 29, 30 తేదులలో నెల్లూరులో ఆఫీసు వని; 3, 4 కావూరు; 5 కావూరు నుండి నెల్లూరు; 7 నెల్లూరు కాలూకాగ్రామాలు; 8, 9 వెంకటగిరి; 10 వెంకటగిరినుండి నెల్లూరు; 13 నెల్లూరునుండి కావలి, 14 కావలి; 15 కావలినుండి ఉదయగిరి; 23 ఉదయగిరినుండి నెల్లూరు; 27 నెల్లూరు నుండి గూడూరు; 28 గూడూరునుండి నెల్లూరు.

పోట్లపూడి హత్యానంతరణం

పోట్లపూడి ప్రాథమికోపాధ్యాయుడు, పోస్టుమాస్టరు అయిన శ్రీ వి. వెంకయ్య 2 తేది రాత్రి హృదయవలసమాగిపోయి, హఠాత్తుగా అకాలమరణానికి గురియైనాడు. శ్రీ వెంకయ్య అరోజు రాత్రి 9 గంటలవరకు పిల్లలకు చదువు చెప్తుండినాడట. అతని వయస్సు 45 సంవత్సరాలు వుండవచ్చు.

శ్రీ వెంకయ్య ఔతికకాయాన్ని చూడుటకు గ్రామం యావత్తు–పెద్దలు, పిన్నలు; స్త్రీలు, పురుషులు – కదలివచ్చింది. శ్రీ కోడూరు కా లి రె డ్డి మరణించినప్పుడు వచ్చినట్లు వచ్చారన్నారు.

శ్రీ వెంగయ్య తన ఉద్యోగ ధర్మాలను లోటులేకుండ నిర్వర్తించేవాడు. వి ద్యా ర్థుల చదువుచెప్పే ఉపాధ్యాయుడుకాదు వెంకయ్య. ఒక్క సంవత్సరం అతనివద్ద చదువుచెప్పుకుంటే మొదటి పా ఠం లో బేరేస్థాయివచ్చేది పిల్లలకు. ఎంతోమందిని పున్నతవిద్యకు తరిపీపుజేసాడు. అందుకు ముందు పి ఉపాధ్యాయుడు యా పా టి శ్రద్ధను వహించబేదేమోననిపిస్తుంది. తన పనితప్ప, యి త ర విషయాలలో తల దూర్చకుండా, అం ద రికీ మంచిగావుండి అం ద రి అభిమానాన్ని చూరగొన్నాడు. భార్య, ఒక్క కుమారుడు వున్నాడు. వి ఆధారమూలేని కుటుంబం.

మంచికి, వు ప కా ర హృదయాలకు పేరుబడిన పోట్లపూడి గ్రామస్తులు శ్రీ వెంకయ్య కుటుంబానికి వీజైనా సహాయం చేయగలరని ఆ శి స్తా ను. శ్రీ వెంకయ్య ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించు గాక. వారికుటుంబానికి మా సానుభూతి.

—శ్రీరామమూర్తి.

ఊటుకూరు కట్టుబాటు

రావూరు తా లూ కా ఊటుకూరులో ఘ్రాగుడు దినదినమిరిపోయింది. ఉత్పత్తిగూడా హెచ్చుదాటింది. ఈ వివరీత పరిస్థితులను గమనించిన పంచాయతి అధ్యక్షుడు శ్రీ తక్కెళ్లపాటి అంకయ్య, మాజీ అధ్యక్షుడు శ్రీ తక్కెళ్లపాటి పెంచలయ్య, గ్రామ మునసబు శ్రీ తక్కె ళ్ల పా టి పెద అంకయ్యగారలు, గ్రామస్తుల సమా వే శాన్ని ఏర్పాటుజేసి, ఘ్రాగుడుఉత్పత్తులను కఠినంగా అరికట్టుటకు శీ ర్మా నిం చు కున్నారు. ఘ్రాగినా, కాచినా గట్టిదర్యలు తీసుకొనుటకు, సమాజాభాన్ని తెలిసిన వారికి బహిమానమిచ్చుటకు ని ర్ణ యిం చారు. ఈ కట్టుబాటు ఉల్లంఘించిన ఒక వ్యక్తిని పట్టుకోవడంగూడా జరిగింది.

ఊటుకూరు గ్రా మ స్తు ల ఈకృషి ప్రశంసనియమైనది. మద్యనిషేధం విజయవంతంకావాలంటే ఊటుకూరువారివలె ప్రతిగ్రామస్తులు పూనుకుంటేనే సాధ్యపడు తుందిగాని, పో లీ స్ వ ల్ల, ప్రభుత్వంవల్ల అయ్యేపనిగాదు. ఘ్రాగుడును నిరోధించగలిగితే గ్రామాలలో నేరాలుగూడా తగ్గుతాయి. పనిపాటులకు మనుషుల కొరతవుండదు. స్వయంకృషితో ఘ్రాగుడును నిరోధించడం గ్రామానికి శ్రేయస్కరమనేది గమనిస్తే, ప్రతిగ్రామం ఊటుకూరువారి ఆదర్శాన్ని అనుసరించగలదు.

కనిగిరి కబుర్లు

28–10–62 తేదీన కనిగిరిశాలాకాలోని వాగువల్లిలో గాలి వెంకట్రామయ్య, గాలి వెంకటనుబ్బయ్య (నేతపనివారు)అనే అన్నదమ్ములు యిరువురు సూలుతడిపి మేనుటనే ఇండకొరకు తగవులాడుకొని, వాదోపవాదములు పెరిగి, వి వ ర ము తమ్ముడు గాలి వెంకటనుబ్బయ్య అనే అతను, అన్న గాలి వెంకట్రామయ్య అనే అతనిని రోకలితో కొట్టగా, గాలి వెంకట్రామయ్య శే 30 ది చనిపోయినాడు.

క నిగిరి సబ్‌యిన్‌స్పెక్టరు షేక్ మస్తాన్‌సాహెబుగారు కేసు దర్యాప్తుజరిపి గాలి వెంకటనుబ్బయ్యను అరెస్టుచేశారు.

* * *

వర్షము కురవడం, పాడేరు రావడం, సర్టిఫికేట్లు కొట్టుపోవడం, రెండురోజులు పూర్తిగా ప్రయాణములు రద్దుకావడం, తమవరి నాళ్లంరోజులు మనుషులను, సామానులను పీరు దాటించి ఒడ్డువవుంచే బస్సులలో ప్రయాణించడం హమాలు అయిపోయింది. ఈ దపా వారంరోజైనప్పటికీ రాళ్లు సరిచేయలేదు. గాన ప్రజలు బానా అవస్థలు పడుచున్నారు.

ఈ పా డేరుకు (అలవలపాటివద్ద) బ్రిడ్జి కట్టవంపన అవసరమును ప్రభుత్వమునకు ప్రజలు ఎన్నియో విజ్ఞప్తులద్వారా పెట్టిందారు. కాని లాభంలేక పోయింది. కొన్ని సంవత్సరములకు ఈ పాడేరుకు రెండుమైళ్లలోపల అదే రోడ్డులోవుండే నేరెళ్ల వాగుకు బ్రహ్మరూపాయలు శాంక్షన్ చేశారు. కంట్రాక్టరుగూడా పచ్చారు; రాయి పనైరా తోలిందారు. యింతలో కొందరు నాయకులు నేరెళ్లవాగుకన్నా పా డేరు బాలాముఖ్యమగనక పాడేరుకు బ్రిడ్జి

—మొరవ 6 వ పేజీలా

కనిగిరి సమితిలో శ్రీ తిరుపతి నాయుడు బలం 29 కి పెరిగింది

వర్గాల బలాబలాల మార్పు : బడ్జెట్ ఏకగ్రీవ ఆమోదం

30, 31 శే దు ల లో కనిగిరిసమితి బసరలుబాడీ సమావేశములు జరిగినవి. ఈ సమావేశములో స్థాంపా సంఘాలలో ఆమోదించని బడ్జెటు యింకా ఇతర అర్థిక విషయములు వుంచబడినవి. బడ్జెట్టు ఏక గ్రీవముగా ఆమోదించబడినది. కొన్ని యితర విషయములు చర్చించి కొన్ని ఏక గ్రీవముగానున్నా, కొన్ని ఓటింగుద్వారా యున్నా, ఆమోదించబడినవి. ఓటింగులో 29 మంది అధికారపక్షమును బలపరచగా 16 మంది ప్ర తి ప క్ష ము ను అనగా శ్రీ రామముబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి వర్గమును బల పరచిరి. 4 గురు తటస్థులుగా వుండిపోయిరి. మొత్తముసభ్యులు 55 మందిలోవారంరోజుల క్రిందట చనిపోయిన అలవలపాడు ప్రెసిడెంటు పోను 54 ది గాను 49 మంది హాజరైరి. హాజరుకానివారిలో వి. రామ సుబ్బారెడ్డిగారు ఒకరు. అధికారపర్గము వారు బాలా ఉత్సాహముగావున్నారు. కాని ముఖ్యముగా తిరువతినాయుడుగారు గమనించవలసిన ముఖ్యవిషయమొకటున్నది. వర్గములలో బాలామార్పు వచ్చినది. గ్రూపులుగావుండి అభివృద్ధినిరోధించుట సమంజసం కాదని బాలామంది గుర్తించారు. కాని ఈ అదను శ్రీ తిరుపతినాయుడు బాలా తెలివిగా వుపయోగించుకొని అంతరిని కూడగట్టుకొనుటకు ప్రయత్నించాలి. వీ విభజనైన వింకము రసవరపక సాధింపులు మరచి అం ద రి ని సమభావంతో చూడాలి. అంచరి ప్రెసిడెంట్ల సానుభూతిని పొంద ప్రయత్నించాలి. కమ్యూనిస్టుపార్టీ అని సిద్ధాంతమునకు కట్టుబడి వారిపార్టీ పేరుతో వుండువారు బహు కొద్దిమంది. మిగతావారినిఎలాగైననూ మార్చవచ్చును. మంచిపనులు చేస్తూవుంటే అందరూ కలసి వస్తారు. రామసుబ్బారెడ్డిగారితో యిది వరకువున్న బాలామంది ప్రె సి డెం ట్లు శాదహా తిరుపతినాయుడితో చేరారు. ప్రెసిడెంటు శ్రీ అవుల కోటిరెడ్డిగారు తట స్థులుగా వుండిపోయారు. 30 వ తేది ఇతర విషయములు చర్చించి 31 తేది బడ్జెటు సమావేశము జరిపిరి. ప్రతిపక్షముతరపున ముఖ్యముగా కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. ఓబులరెడ్డిగారు బాలా విషయములలో ప్రతి వుండింది వివలులైరి.

—ఒక కాంగ్రెస్‌వాది

తోటపల్లిగూడూరు

గత 30 తేది జరిగిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షుడు శ్రీ రాజగోపాలరెడ్డి

సమితులు: సమాజసేవ

గారుగాకుండ, వుపాధ్యక్షుడు శ్రీ కామిరెడ్డి దశరథరామరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ప్రైవేటురాక్రమణను నిరసిస్తూ తీర్మానించబడినది; మరికొన్ని యితర తీర్మానములతోపాటు, నెల్లూరు సౌత్ రైల్వే స్టేషన్‌పట్ట అండర్‌బ్రిడ్జి నిర్మించవలసిందిగాగూడా తీర్మానించబడింది. ఈ సమావేశంలో 20 మంది సభ్యులు పాల్గొన్నారు.

—ఉ. వి.

గూడూరు

గూడూరుసమితి ఉద్యోగబృందం తమ ఒకరోజు వేతనాన్ని దేశరక్షణనిధికి సమర్పించారు. వి. డి. ఓ. శ్రీ ఆర్. రామయ్యగారు ఈ నిధికేకరణకు దోహదముజేసారు.

—ఉ. వి.

ఓజిలి వార్షికోత్సవం

గూడూరుసమితికి చెందిన ఓజిలిలో పంచాయతిరాజ్య త్రితీయవార్షికోత్సవము, దీపావళి కార్యక్రమము శివాజీ యువక మండలివారిచే నిరాడంబరంగా నిర్వహించబడింది. ఉత్సవానంతరం పెద్దఎత్తున ప్రమాదం జరిగింది. గ్రామంలోని రహదారిని బాగుచేయుటకు యాబైఎండ్లుతోసహా పెద్దలు యువకులు స్త్రీలు పాల్గొన్నారు.

సాయంకాలం వరుగుడుపందెం పోటీ తర్వాత, బహిరంగసభ జరిగింది. సాయంకాలం వరుగుడుపందెం పోటీ తర్వాత, బహిరంగసభ జరిగింది. నాయుడుపేటసమితి ఉపాధ్యక్షుడు శ్రీ వేణుగోపాల రెడ్డి సభాధ్యక్షతవహించారు. గూడూరు వి. డి. ఓ. శ్రీ రమణయ్య, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వెళ్ళూరు లక్ష్మివరప్రసాదరెడ్డి, యస్. ఇ. ఓ. శ్రీ సి. ఆత్రేయగారలు ప్రసంగించారు. దేశరక్షణనిధికి వరిధిగా విరాళాలు ప్రోగుజేసి పంపవలసిందిగా విజ్ఞప్తిజేసారు.

సభానంతరం ఇతర నృత్యనాటికల తోపాటు శ్రీ ఆత్రేయగారి 'అందరికోసం' అనే ప్రబోధనాటకంగూడా ప్రదర్శింపబడింది. యువక్‌మండలి ప్రెసిడెంటు శ్రీ జన్నాదవరెడ్డి బహుమతులు వంచారు. కార్యదర్శి శ్రీ వల్లూరు సూర్యప్రకాశరావు వందనసమర్పణం గావించారు.

—ఉ. వి.

పంచాయతిరాజ్య దినోత్సవం

దక్కిలి:–వెంకటగిరి సమితిలో అదర్శ పంచాయతిగా వెయ్యి రూపాయలు బహుమతిపొందిన దక్కిలిలో 1 తేది పం చా యతీ అధ్యక్షుడు శ్రీ వుల్లారెడ్డి అధ్యక్షతన సభ, గ్రామ మునసబు శ్రీ పిల్లి వెంకట రెడ్డిగారి అధ్వర్యాన అ ట ల పోటీలు జరిగాయి. 1962–63 లో గ్రా మం లో రూరల్ డిస్పెన్సరీ, మాధ్యమిక పాఠశాలను వెలకొల్పవలసిందిగా ప్ర భు త్వాన్ని కోరుతూ, పిల్లికి గ్రామస్తులు శ క్తి సహకారం సాయపడగలరని వాగ్దానంచేస్తూ వుపన్యాసాలు సాగినవి. దేశరక్షణనిధికి రూ 300 లు పంపవలసినట్లు తీర్మానించబడింది.

—మి. యల్. నరసయ్య.

* * *

అన్నారెడ్డిపాళెం:- 1 తేది అం ధ్ర రాష్ట్ర పంచాయతిరాజ్య ది వో త్స వం

—మొరవ 6 వ పేజీలా

అమెరికన్ అమ్మోనియం ఫాస్ఫేటు

వాడుటకు మంచి అదను

ఇందులో సత్రజని 20%, భాస్వరము 20% వున్నది. ఇటు అమ్మోనియం సల్ఫేటు, అటు సూపర్ ఫాస్ఫేటు యిచ్చు గుణాన్ని యీ ఒక్క ఎరువు యివ్వగలదు,

—— ఇంకనూ మా వద్ద ——

ఎముకల పొడి–ఎముకల బూడ–సూపర్ ఫాస్ఫేటు–అమ్మోనియం ఫాస్ఫేటు

వరి, పొగాకు, అరటి, చెఱకు, వేరుశనగ, వంగ, మిరప, పసుపు మొదలగు తోటలకు కావలసిన

మిశ్రమ ఎరువులు

మిరప – నిమ్మ – మున్నగు చెట్లకు వచ్చు

ముడత నివారణ మందులు

యెండ్రిన్ మొదలగు మందులు చల్లుటకు సుప్రసిద్ధ అమెరికన్ స్ప్రింగ్‌కంపెనీవారి

స్ప్రేయర్లు – డస్టర్లు

దొరకును – రైతులు వీటి ప్రయోజనాన్ని పొందవలసినదిగా కోరుతున్నాము.

ఆంధ్ర బోరమిల్లు కంపెనీ,

ఆఫీసు : నెల్లూరు (రేబాలవారివీధి). ఫ్యాక్టరీ : కొడవలూరు.

ఫోన్ : 67. ఫోన్ : 3.

నెల్లూరు నలుమూలలా

విమర్శకుడు

తెగుళ్ల నివారణకృషి.

నెల్లూరు, కోవూరు, కావలి తాలూకాలలో, వెనుక దిక్కువేసిన వరి పైర్లలో దాదాపు 8 వేల ఎకరాలకు తెగుళ్లుపట్టినట్లు, అందులో 6 వేల ఎకరాలకు తెగుళ్ల నివారణ మందులు చల్లినట్లు వ్యవసాయశాఖ వారు తెల్పుతున్నారు.

తెగుళ్ల నివారణకృషిలో జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ షేక్ మహమ్మద్ ప్రత్యేక శ్రద్ధవహించారు. తెగుళ్ళకు గురైన ప్రాంతాలను సందర్శించి, చుట్టు ప్రక్క జిల్లాలనుండి స్ప్రేయర్లు తెగుళ్ళ మందులు తెప్పించి సహాయపడ్డారు. సస్య రక్షణాధికారి అధ్వర్యమున అన్నిగ్రామాలలో తెగుళ్ళమందు చల్లడం జరుగుతున్నదని తెలుస్తున్నది.

కాంబెట్టా ఏవియేషన్ సర్వీస్ కొంపెనీ వారు యిటీవల బుచ్చిరెడ్డిపాళెం సమితి బ్లాకును సందర్శించి, ఆ బ్లాకులో 4 వేల ఎకరాల పైర్లపై విమానంనుండి మందు చల్లించే ఏర్పాట్లు పరిశీలించి వెళ్లారు.

కోవూరు పంచాయతీసమితివారుకూడ 10 వేల ఎకరాలలో విమానంనుండి మందు చల్లింపచేయుటకు సంసిద్ధపడ్డారట కాని యీ ప్రాంతంలో కాలిబెట్లు విశేషంగా వుండి నందువల్ల అందుకు కాంబెట్టా ఏవియేషన్ సర్వీస్‌వారు అంగీకరించలేదని తెలుస్తున్నది.

సాంఘిక సేవాసంఘం

'ఇండియన్ కాన్ఫరెన్సు ఆఫ్‌సోషల్ వర్క్ 'అనే సాంఘిక సేవాసంఘాన్ని నేడు స్థాపించుకోవడానికి అయోమయాలు పడుతుండిన పోటాపోటీలు సమసిపోయి, జిల్లా కలెక్టరు శ్రీ రాజగోపాల్ సామరస్య కృషితో, రాజీగానే అనేక కార్యవర్గపు ఎన్నికలు జరుపుకోవడం సంతోషకరం.

పై సంఘానికి ఎక్స్ అఫిషియో అధ్యక్షుడు: కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్; ఉపాధ్యక్షుడు: శ్రీ పి. వి. సుబ్బారెడ్డి; గౌరవ ప్రధానకార్యదర్శి: శ్రీ రేబాల సుబ్బరామరెడ్డి; గౌరవ అసోసియేట్ కార్యదర్శులు: శ్రీయుతులు అర్. దేవదానం, వి. అనంతరామయ్యగారలు; గౌరవ కోశాధికారి: శ్రీ నుంకు వెంగళ్రాయశ్రేష్టి; కార్యవర్గ సభ్యులుగా శ్రీమతి రేబాల దమయంతి, కుమారి పొణకా వసుంధరాదేవి, శ్రీయుతులు యస్. వి. గోపాలరెడ్డి, యం. వరాకిచరెడ్డి, నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, పుట్టా బలరామరెడ్డి, గుండాల వెంకట సుబ్బారెడ్డి, చెరుకూరు గోపాలరెడ్డి, కె. శ్రీరాములు, మహమ్మద్ రజాక్ అలీ, ఏ. రాజసింహ, జి. వి. సుబ్బారెడ్డి, ఏనుగ పట్టాభిరామరెడ్డి, ఈశ్వరవాక వేణు గోపాలరెడ్డిగారలు ఎన్నుకోబడ్డారు.

పై ఎన్నిక, ఈ నెల 4 వ తేదిన పై సంఘ అడ్‌హాక్ కమిటీ సమావేశంలో జరిగింది.

సబ్సిడీ బావులు

క్రొత్త బావుల సబ్సిడీస్కీముక్రింద నెల్లూరుజిల్లాకు 250 బావులకు 1,87,500 రూపాయలు రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పథకంక్రింద ఒక్కొక్క బావికి రు. 750 లు సబ్సిడీగా యివ్వబడు తుంది. మూడునెలల్లో మూడువ భాగం ముందు అప్పుగాయివ్వబడి, బావిత్రవ్వకం పూర్తిఅయినతర్వాత ఆఅప్పులు సబ్సిడీగా మార్చబడుతుంది. ఈ బావిక్రింద కనీసం రెండుఎకరాలభూమినైనా సాగులోకి తీసు కొనిరావలసివుంటుందట. అవిగాక త్వరలో మరొక 300 సబ్సిడీబావులు మనజిల్లాకు మంజూరయ్యే సూచనలున్నవి.

జిల్లాపరిషత్తులు స్థాయీసంఘం వివిధ సమితులు, బ్లాకులకు యీ క్రిందివిధంగా పంపకంచేసినట్లు తెలుస్తున్నది: వెలిగండ్ల 18, వెంకటగిరి 17, కోట 15, వెంకటాచలం 5, తోటపల్లిగూడూరు 1, బుచ్చి 1, అల్లూరు 1.

ఇది అయినవారికి ఆకులలో, కాని వారికి కంచాలలో పెట్టించడంగాదని, నాన్ డెల్టాప్రాంతాలకే ముందు ప్రాధాన్యం యివ్వబడిందని, ఎక్కువకావలసిన వారికి ఈసారి కోటాలో కేటాయించగలమని పరిషత్తు అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు చెప్పారు.

రక్తదాత

అనారోగ్యంతో రెండు మాసాలుగా నెల్లూరు హాస్పిటల్లో చికిత్సపొందుతుండిన రక్తదాత శ్రీ ఎస్. వి. నరసింహారావుగారు ఆరోగ్యవంతులై గత నెల 20 తేది వెంకటగిరికి చేరారు.

శ్రీ నరసింహారావుగారి రక్తదాన ప్రబోధపు విలువ అవసరము దేశంలో నేడు ఎంతో గుర్తింపుకు రాగలదు.

పడమటిపాళెం హత్యాకేసు వరదారెడ్డికి జీవితఖైదు

కోవూరు తాలూకా పడమటిపాళెంలో రివాల్వర్‌తో శ్రీ ఎద్దుల మాలెకొండారెడ్డి కాల్చి హత్యగావింపబడిన కేసును జిల్లా సెషన్సుజడ్జి శ్రీ పి. యల్. నరసింహారావు విచారణజరిపి, యీ నెల 7 వ తేది తీర్పు చెప్తూ, మొదటి ముద్దాయి దేవరపల్లి వరదారెడ్డికి, భారత శిక్షాస్మృతి 302 సెక్షన్ క్రింద, యావజ్జీవ కారాగారశిక్షవిధించారు. 2, 3, 4 ముద్దాయీలు వరుసగా – ఎద్దుల రమణారెడ్డి, కమతం చిన్నారెడ్డి, దేవరపల్లి జనార్దనరెడ్డిగారలను నిర్దోషులుగా వదలివేశారు.

ప్రాసిక్యూషన్ కేసు:- 1, 4 ముద్దాయీల సోదరి శేషమ్మ ఎద్దుల మాలెకొండారెడ్డి భార్య, వీరి పుత్రికను 4 వ ముద్దాయి వివాహమాడాడు. మాలెకొండారెడ్డి తన ఆస్తిని 24-9-54 తేది సెటిల్‌మెంటు వ్రాసియిచ్చాడు. మాలెకొండారెడ్డి ఆస్తి అయిన తదనంతరమే జనార్దనరెడ్డి దంపతులకు చెందవలసివున్నా, 1957 లోనే మాలెకొండారెడ్డిని యింటనుండి గెంటివేశారు; ఆయన విరూరులో కలదాదు వుంటుండినాడు. ఆస్తివిషయమై సివిల్ ధావాజరిగి శ్రీ మాలెకొండారెడ్డికి అనుకూలమై తిరిగి ఆయన ఆస్తి యాజమాన్యం పొందడం, తర్వాతజనసికిభార్య, పుత్రికతో సంబంధం లేకుండాపోవడం, ఆస్తి తమ చేతిక్కకుండాపోవడంతో విరోధాలు పెరిగి, పై నల్గురు ముద్దాయిలు మాలెకొండారెడ్డిని హతమార్చుటకు కుట్రజన్నారని, 28-6-62 తేది ఉదయం మాలెకొండారెడ్డి తన కాటితోపుకువెళ్లి యింటికి తిరిగి వస్తుండగా, పడమటిపాళెంసెంటర్‌వద్ద మొదటిముద్దాయి వరదారెడ్డి రివాల్వర్‌తో నాల్గుసార్లు కాల్చి హత్యచేశాడని, 2, 3 ముద్దాయిలు వరదారెడ్డి యీ నేరంలో తోడ్పడినారనేది ప్రాసిక్యూషన్ కేసు.

మొదటిముద్దాయి తనతమ్ముడు, సోదరిమాత్రకు ఆస్తిని సంక్రమింపచేయదలచి ఉద్దేశ్యపూర్వకంగా, ముందు ప్రయత్నంతో, క్రూరంగా ఒక రక్షణలేనివ్యక్తిని రివాల్వరుతో కాల్చి హత్యచేసినాడని, యిది బాగా రుజువైనదని తనతీర్పులో జడ్జిగారు పేర్కొన్నారు.

ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ జి. సారంగపాణి, శ్రీ వి. అంకిరెడ్డి; ముద్దాయి పక్షంగా శ్రీయుతులు సి. శ్రీనివాసులు, టి. రామమూర్తిగారలు వాదించారు.

రజియాబి హత్య: ముద్దయిల శిక్షలు రద్దు

1960 అక్టోబరు 10 తేది నెల్లూరులో జరిగిన పదేళ్ల ముస్లిం బాలిక రజియాబి హత్యకు సంబంధించి, ఆకేసులో ముద్దయిలయిన సయ్యద్ షబీర్ మొహిద్దీన్, షేక్ గౌస్‌మొహిద్దీన్‌ల కురుపరకు, నెల్లూరు అడిషనల్ జిల్లాసెషన్సు జడ్జిగారిచే 1-7-61 తేది విధింపబడిన యావజ్జీవ ఖైదు, ఏడేండ్ల కఠినశిక్షలను, రద్దుచేస్తూ అప్పీలులో, న్యాయమూర్తులు శ్రీ బసిరెడ్డి, శ్రీ పింగాగారలుగల హైకోర్టు డివిజన్ బెంచి, గత 26 తేది తీర్పు చెప్పింది.

రెండవ ముద్దాయి ప్రాసిక్యూషన్ సాక్షులలో ఒకరికి చెప్పినాడని చెప్పబడే దానిమీద ఆధారపడడంలో జడ్జి తప్పు చేసాడని; అది తప్పు ఈ కేసులో న్యాయశాస్త్రసంబంధమైన ఏ యితర సాక్ష్యమూ లేదని; ఈకేసులోవలె సంశయాస్పదమైన సాక్ష్యం ఆధారంగా శిక్ష విధింపబడతగదని న్యాయమూర్తులు తమతీర్పులో వెలిబుచ్చారు.

హైకోర్టులో ముద్దయిలపక్షంగా న్యాయవాదులు శ్రీ పి. కృష్ణారెడ్డి, అర్. వి. సుబ్బారావుగారలు వాదించారు.

ముప్పయి రూపాయల విలువ చేసే కమ్మలు వగైరాలకొరకు రజియాబి పొదలకూరురోడ్డు సమీపంలోని పుట్టలలో హత్యగావింపబడడం అది మూడు రోజులకుగాని బయటపడకుండడం, ఈకేసులో హంతకులను పట్టియిచ్చుటలో మద్రాసు పోలీస్‌కుక్క టిప్ ప్రముఖపాత్ర వహించడం, ఈ కేసు నెల్లూరులో అత్యంత సంచలనాన్ని కల్గించడం పాఠకులకు విదితమే.

చైనాయుద్ధం: ప్రజాచైతన్యం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతన యీనెల 6వ తేదిన కోఆపరేటివ్‌బ్యాంకులో సమావేశమైన నెల్లూరుజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశము, చైనా దండయాత్రవల్ల ఏర్పడిన అత్యవసర పరిస్థితిని, కాంగ్రెసువాదుల బాధ్యతలు, కర్తవ్యాలగురించి సమాలోచించింది. ప్రదేశ్‌కాంగ్రెసు జారీచేసిన సర్క్యులర్‌ను శ్రీ సంజీవరెడ్డిగారు చదివి వివరించారు. జాతీయరక్షణకు ప్రజలను సమీకరించేందుకు, జిల్లాకాంగ్రెసుపక్షాన ఒక ఉపసంఘాన్ని నియమించాలని కానససభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య సూచించారు.

తర్వాత చైనా దండయాత్రను నిరసిస్తూ; సరిహద్దులలో చైనా ముష్కరులను వీరోచితంగ ఎదుర్కొంటున్న భారతసైనికుల శౌర్య పరాక్రమాలను ప్రశంసిస్తూ; ప్రధాని శ్రీ నెహ్రూ పిలుపునందుకొని ప్రజలు ప్రదర్శిస్తున్న సమరోత్సాహమును, ప్రభుత్వానికి వారందజేస్తున్న సహకారమును అభినందిస్తూ; మాతృదేశరక్షణకు తమ సంపూర్ణసహకారాన్ని అందివ్వగలమని ప్రధాని శ్రీ నెహ్రూకు హామీనిస్తూ; ప్రజలు తమశక్తికొలది జాతీయరక్షణనిధికి నగదు బంగారం సమర్పించాలనీ, రైతులు, కార్మికులు అధికోత్పత్తి సాగించాలని, యువకులు స్వచ్ఛంద జాతీయ సైనిక దళాలలో విరివిగా చేరాలని విజ్ఞప్తిచేస్తూ; ఈ అవసరమయంలో భారతదేశానికి సైనికసహాయాన్ని అందిస్తున్న అమెరికా, బ్రిటన్, కెనడా వగైరా రాజ్యాలకు, చైనా దురాక్రమణను ఖండించి, భారతదేశానికి సానుభూతినందజేసిన తదితర బరోపా, లాటిన్ అమెరికా, ఆఫ్రోసియారాజ్యాలకు కృతజ్ఞతాభివందనాలందజేస్తూ; పరీక్షాసమయంలో చైనానుబలపరచి, భారతదేశాన్ని వెన్నుపోటు పొడచిన రష్యా తదితర కమ్యూనిస్టు రాజ్యాల మిత్రద్రోహాన్ని ఖండిస్తూ గావించిన తీర్మానాన్ని జిల్లా కాంగ్రెసుసమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని శ్రీ సంజీవరెడ్డి ప్రతిపాదించగా, శ్రీ జి.సి. కొండయ్య బలపరచారు.

నాటిసాయంత్రం జిల్లాకాంగ్రెసు సంఘ అధ్వర్యాన బ్యాంకి ఆవరణంలో శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకూడ పై తీర్మానమునే ఆమోదించింది. తీర్మానాన్ని జిల్లాపరిషత్ చేర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ప్రతిపాదించగా, శ్రీ యల్. వి. కృష్ణారెడ్డి బలపరచారు.

చైనా దండయాత్ర వెనకదాగిన రాజకీయ కుట్రను, భారత కమ్యూనిస్టుల విద్రోహబుద్ధిని, జాతీయరక్షణావశ్యకత గురించి శ్రీయుతులు ఆనం సంజీవరెడ్డి, జి. సి. కొండయ్య, కోరాబత్తిన చిన్నయ్యగారలు విపులంగా ఉపన్యసించారు.

సభకుముందు 4 వేలమంది విద్యార్థులు, యువజనులు, చైనావ్యతిరేక నినాదాలు చేసుకుంటూ పురవీధులలో ఉత్సవంగా సాగించారు.

కాగడాల ఉత్సవం

ఈనెల 6 వతేది రాత్రి నెల్లూరు పురవీధులలో 2 వేలమంది ప్రజలు కాగడాల ఉత్సవం జరిపారు. 7అడుగుల చౌ-ఎన్-లై బొమ్మను ఊరేగించి, ట్రంకురోడ్డులో రమణవిలాస్ హోటలుముందు దగ్గం చేశారు. ఈ ఉత్సవాన్ని శ్రీ జి. సి. కొండయ్య ప్రభృతులు ఆర్గనైజ్ చేశారు.

కోవూరు సభలు

కోవూరులో 6 వ తేది సాయంత్రం మండల కాంగ్రెస్ అధ్వర్యాన, శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన చైనా దురాక్రమణ నిరసనసభ జరిగింది. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి, జిల్లాపరిషత్ చేర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి ఉపన్యసించారు.

ఈ నెల 7 వ తేది రాత్రి కోవూరులో శ్రీ బెజవాడ పాపిరెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష సభ జరిగింది. శ్రీయుతులు జి. సి. కొండయ్య, డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, యం. యస్. రామచంద్రమూర్తి, బేమిరెడ్డి మాలకొండారెడ్డిగారలు చైనా దురాక్రమణ ఖండిస్తూ మాట్లాడారు.

హోటల్, బస్ వర్కర్ల నిరసన

కమ్యూనిస్టుల అధ్వర్యంలో వుండే నెల్లూరుపట్టణ హోటలు వర్కర్సు సంఘం 5 తేదీన; జిల్లా బస్ వర్కర్సు యూనియన్ 2 తేదిన, చైనా దురాక్రమణను ఖండిస్తూ తీర్మానాలు చేశాయి. ఈ పోరాటాన్ని సామరస్యంగా పరిష్కరించుకుక

—కొరవ 5 వ పేజీలో

యునైటెడ్ ఇండియా రోలర్ ఫ్లోర్ మిల్లు (ప్రై) లిమిటెడ్
మద్రాసు–1. వారి
GOPURAM BRAND MAIDA
గోపురము మార్కు మైదా, రవ్వ
GOPURAM BRAND SUJI
విక్రయించబడును.
స్టాకిస్టు
శ్రీనివాస ఏజెన్సీస్, స్టోన్‌హౌస్‌పేట–నెల్లూరు

పంటలకు పట్టే చీడలు–తెగుళ్ళను
అమోఘముగా - మితవ్యయంతో సులభముగా నివారించుటకు
MICO
మైకోవారి చీడల–తెగుళ్లమందులను వాడండి
డి. డి. టి. బి. హెచ్. సి., లిండేన్, ఎండ్రిన్, క్లోర్డేన్, హెప్టాక్లర్ మలాథియన్, థియోడాన్, రాగి మిశ్రమములు. గంధకములకు సంబంధించిన వివరములకు ఈ క్రిందివారితో సంప్రదించండి
ది మైసూర్ ఇన్‌సెక్టి సైడ్స్ కంపెనీ,
31-బి. నార్తుబీచ్‌రోడ్ – మద్రాసు-1.

చెరువు రిపేరుకు టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖ, నెల్లూరు.

కడప జిల్లా, బద్వేలి తాలూకా, దర్బావారి అగ్రహారం చెరువు పునరుద్ధరణచేయుటకు

సూపరింటెండింగ్ యింజనీరుగారి ఆఫీసులో 26-11-62 తేదిన పైననిర్ణీత టైములో సీల్డు టెండర్లు తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు రూ. 10-20 న. పై.

టెండరు డాక్యుమెంట్లకొనుటకు ఆఖరు తేది 18-11-62

టెండరు ధరావతు రుసుము రూ 3,500 లు

పీర్ బషీరుద్దీన్ అహమెద్ ఖాన్,

సూపరింటెండింగ్ ఇంజనీరు, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

దేశరక్షణ నిధి: నెల్లూరు జిల్లాలో ప్రజోత్సాహం

జాతీయరక్షణనిధికి నెల్లూరుజిల్లా నలు ప్రాంతాలనుండి నగదు, బంగారం ప్రవాహంగా చూతుతున్నది. ప్రజలు స్వచ్ఛందంగా విరివిగా విరాళాలు, జిల్లాకలెక్టరు గారికి పంపుతున్నారు; కొందరు స్టేట్ బ్యాంకిలో జమకట్టుతున్నారు. మరికొందరు నేరుగా ఢిల్లీకి పంపుతున్నారు. కలెక్టరుకు స్టేట్‌బ్యాంకికి ప్రారంభంనుండి యీనాటి వరకు రు.16, 815-83 న. పై. లు నగదు; బంగారం 40.5 గ్రాములు; పోస్టాఫీసుకు మనియార్డర్లద్వారా రు. 862-70 న.పైలు చేరాయి.

నిధిసేకరణోద్యమాన్ని వ మ స్వ య పరచి, న్యక్రమమార్గంలో నడిపించేందుకు "జిల్లా జాతీయరక్షణనిధి సేకరణసంఘము"ను త్వరలో నెలకొల్పుటకు జిల్లా కలెక్టరు శ్రీ రాజగోపాల్ ఆలోచిస్తున్నారు. రశీదు పుస్తకాలు అచ్చువేయించి, వాటిని జిల్లా అంతటా పంపకంగావించి, అధికారులు, అ న ధి కా ర ప్రముఖులద్వారా జాతీయరక్షణనిధికి విరాళాలను సేకరించదలచినట్లు మా ప్రతినిధితో క లె క్ట రు చెప్పారు. బహుశా వచ్చేవారంలో "జిల్లా జాతీయరక్షణనిధి సేకరణ సం ఘ ం" ఏర్పాటుకావచ్చు.

విరాళాల వివరాలు

శ్రీ గొగినేని వెం క టే శ్వ ర రా వు రూ. 10,000; శ్రీ రాయవరపు శం క రయ్య (ఢిల్లీకి) రూ. 1001; శ్రీ మ తి పొణకా క న క మ్మ రూ. 116; పొందురంగ అన్నదానసమాజం 251; ఇంపీరియల్ బ్యాంకు సిబ్బంది రూ 101; జిల్లాపరిషత్ సిబ్బంది రూ 704-85 న. పై; నెల్లూరు గవర్నమెంటు మోడల్ హైస్కూలు విద్యార్థులు, సిబ్బంది రూ 702; అ పో లో డి డి ప్రొప్రయిటరు శ్రీ బషీరు రూ 1000 లు; గవర్నమెంటు పాలిటెక్నిక్ సి బ్బ ం ది రూ 476; పా లి టె క్ని క్ వి ద్యా ర్థు లు రూ 824; నె ల్లూ రు ఆర్. యస్. ఆర్. యం. హైస్కూలు సిబ్బంది; విద్యార్థులు 678-13 న. పై; సింహపురి సు వ ర్ణ రజతపారిశ్రామికులు 240; నెల్లూరు బులియన్ మ ర్చ ం ట్లు 1116; శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి 1116; కోట గ్రామస్థుల తరఫున 601; బి. శేషాద్రిరెడ్డి కుమారుడు వై. యం. సి. ఎ. బాలవిహార్ వి ద్యా ర్థి మాస్టర్ అశోక్ 116; నిర్మల అ ధి వ తి శ్రీ బి. కొండారెడ్డి 116; రే బా ల సుబ్బ రామరెడ్డి 116; వాకాడు హొస్టలువకీలుగా 111; కలెక్టరు, జాయింటు కలెక్టరువారి ఆఫీసు సిబ్బంది 500; జిల్లా పంచాయతీ ఆఫీసు 54; డివిజనల్ పంచాయతీ ఆఫీసు 24; జిల్లాస్టాటిస్టికల్ ఆఫీసు 22-26; రిజ్లేషనల్ ఆఫీసు 28; అసిస్టెంటు వ ర్జి క్ ప్రాసిక్యూటర్లు 41; జిల్లా ఎ ం ప్లా య్ మె ం టు ఆ ఫీ సు 47; కావలి ఆర్. డి. ఓ. ఆ ఫీ సు రూ 108; నెల్లూరు ఆర్. డి. ఓ. ఆఫీసు రూ. 80/-; జి ల్లా రి జి స్ట్రా రు ఆ ఫీ సు రూ. 80-85 న.పై; డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫీసు - నార్తుసర్కిల్ రూ. 127/-; అసిస్టెంటు సెటిల్‌మెంటు ఆఫీసు రూ. 122-37; నెల్లూరు తాలూకా ఆఫీసు రూ. 230/-; కనిగిరి సబ్ ట్రెజరీ ఆఫీసు రూ. 19-93; గూడూరు సబ్‌కలెక్టరు ఆ ఫీ సు రూ. 52-50; గూ డూ రు తాలూకాఫీసు రూ. 180; గూడూరు సిరమిక్ ఫ్యాక్టరీ రూ. 524; గూడూరు గ్లాస్ ఫ్యాక్టరీ రూ. 800; మైనింగు ఇన్‌స్టిట్యూట్ రూ. 259; గూ డూ రు సిరమిక్ ఇన్‌స్టిట్యూట్ రూ. 101; గూడూరు మునిసిఫ్ మేజస్ట్రేటు రూ. 80; II క్లాసుమేజస్ట్రేట్ రూ. 9; గూ డూ రు బి. డి. ఓ. సి బ్బ ం ది రూ. 217; గూడూరు అసిస్టెంటుఇంజనీరు ఆఫీసు రూ. 63; గూ డూ రు మునిసిపల్ ఆఫీసుసిబ్బంది రూ. 349; గూడూరు స్పెషల్ డిప్టీకలెక్టర్సు ఆఫీసు రూ. 81; గూడూరు ఇన్‌కంటాక్సు ఆ ఫీ సు రూ. 101; నెల్లూరు డిప్యూటీరిజిస్ట్రార్ ఆఫీసు (సౌత) రూ. 127; జిల్లా ట్రెజరీఆఫీసు రు. 261-63; ఆత్మకూరు, గూడూరు, కావలి, రాపూరు, వెంకటగిరి, కందుకూరు, కో వూ రు, సూళ్ళూరుపేట సబ్ ట్రెజరీ ఆఫీసుల సిబ్బంది రూ. 159-95 లు; ఆత్మకూరు తాలూకా ఆఫీసు రూ. 116-20; స్పెషల్ డిప్టీతహసిల్దారు ఆఫీసు (ఐ. టి.) నెల్లూరు రూ. 25; గూడూరు రాజరాజేశ్వరీ ఆ యి ల్ మిల్లు రూ. 116; గూ డూ రు డివిజనల్ పంచాయతీ సి బ్బ ం ది రూ. 18; గూ డూ రు లోకల్‌ఫండ్ ఆఫీసు సిబ్బంది రూ. 43;

నెల్లూరు ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసు 116/-; నెల్లూరు కమర్షియల్ టాక్సు ఆఫీసుసిబ్బంది రు. 53/-; దేవాదాయధర్మాదాయశాఖఅసిస్టెంట్ కమిషనర్ ఆఫీసు రు. 52/-.

నెల్లూరుజిల్లాలో మొత్తం పోలీసుశాఖ సిబ్బంది రు. 3159/-లు జాతీయరక్షణనిధికి సమర్పించారు. ఇదిగాక ప్రత్యేకంగా వెంకటగిరిసర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ అరుణాచలపతి రు.100/-; నె ల్లూ రు డి. సి.బి. సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. యఫ్. జె. పిరాస్వామి రు. 100/- డి. సి. బి. హెడ్‌కానిస్టేబిల్ నెం. 553 శ్రీ యమ్. వెంకయ్య ఒకనెలజీతం రు. 110/-లు; హెడ్‌కానిస్టేబిల్ 313 శ్రీ వి. వీరయ్య రు. 100/-లు; హెడ్‌కానిస్టేబిల్ 249 యమ్. అబ్దుల్ హమీద్ రు. 10/-లు జాతీయనిధికి ధారాదత్తం చేశారు.

సమితులు, సి బ్బ ం ది, విద్యాసంస్థలు కూడ యథోచితంగా విరాళాలిచ్చారు. పామూరు జిల్లాపరిషత్ హై స్కూ లు రూ. 426; రేపూరు హైస్కూలు రూ 50; ప్రాథమిక పాఠశాల 9; కొండపి పంచాయతీ సమితి సిబ్బంది 158-42; కా వ లి పంచాయతీసమితి సి బ్బ ం ది 476; చిత్రగుంట రైల్వే కాంట్రాక్టరు 50; వింజమూరు సబ్‌పోస్టుమాస్టరు ప్రతినెలా 5; అనంతసాగరం గ్రామయువజన సంఘం 116; సూళ్లూరుపేట గ్రామస్థులు 1500; ఆత్మకూరు పంచాయతీ సమితి 187; స మి తి సభ్యుల అలవెన్సుల మొత్తం 167; ఇందుకూరుపేట పంచాయతీసమితి సి బ్బ ం ది ఒకరోజుజీతం; ఇందుకూరు పేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ దువ్వూరు బలరామరెడ్డి తన గౌరవవేతనాన్ని, యుద్ధం ముగిసేవరకు జాతీయరక్షణనిధికి యివ్వనిశ్చయించారు. పొ ది లి పంచాయతీ 235-60; కనిగిరి విరాళాలు మొత్తం 105; జనమునుగు స్కూల్ వాచ్ మెన్ రూ 5 లు,

బంగారునగల విరాళం

శ్రీమతి అల్లాడి అ న్న పూ ర్ణ మ్మ 2 బంగారు గాజాలు; వి. ఆర్. హైస్కూలు విద్యార్థులు నలుగురు పెళ్లేటి రఘునాథరెడ్డి, కోడూరు సుధాకరరెడ్డి, గునుపాటి పద్మనాభరెడ్డి, వరకుమూల్‌రైజా తలా ఒక బంగారు ఉంగరము ర క్ష ణ ని ధి కి స మర్పించారు.

యుద్ధరంగం

(మొదటి పేజీతరువాయి)

ఈ రంగంలో చైనా దురాక్రమణను పూర్తిగా తిప్పికొట్టగలస్థితి మనకు వచ్చిందని భావించరాదుకాని,పూర్వంకంటె మెరుగైన స్థావరాలలో మన సైనికులున్నారు. అనుకున్నదానికంటె కొ న్ని రో జు లు ముందుగానే సిపా ప్రాంతంలో భారత సైన్యాలస్థితి మెరుగుపడగల సూచనలు కానవస్తున్నాయి.

లడఖ్ రంగం

ఈ రంగంలో యిప్పటివరకు మనం సంరక్షించుకుంటూ వచ్చిన ఉత్తరలడఖ్‌లో దిపసాప్ నదీ ప్రాంతంలోని ప్ర ధా న భారతసరిహద్దు స్థావరం దౌలత్‌బేగ్‌ఓల్డి, యీవారం చైనాసేనల వశమైనది. యుద్ధవ్యూహరీత్యా యిది అత్యంత ప్రధాన స్థావరం. దీని ఆక్రమణవల్ల, చైనావారికి కారకోరమ్ క ను మ కు విలాంటిభయం లేకుండా సులభప్రవేశం సాధ్యమైనది. ఈ స్థావరం చైనాసేనల వశంగావడంతో, దీపసాంగ్ మైదానాలు, గాల్వాన్ నదిలోయ ప్రాంతంలో చైనాసేనలు స్వైరవిహారం చేయడానికి మార్గం సుగమమైంది.

ఇక దక్షిణలడఖ్‌లో, ఇండియా అతి ముఖ్యసైనిక స్థావరము, ప్రపంచములో కెల్ల ఎత్తయిన విమానాశ్రయము అయిన చుషూల్‌పై పెద్దసైనికదాడి జరుపడానికి, ప్యాంగాంగ్ సరస్సు ప్రాంతంలో చైనావారు విశేషంగా సైన్యాలను సమీకరిస్తున్నారు; దాడికి స న్న ద్ధ ల ౌ తు న్నా రు. ప్రస్తుతం చుషూల్‌కు కొలదిమైళ్ల దూరంలోనే చైనాసేనలున్నవి. చుషూల్ చుట్టూగల కొండలమీద స్థావరమేర్పరచుకొని, చుషూల్ విమానాశ్రయానికి వస్తున్న భారతవిమానాలను పడగొట్టడానికి మెషీన్‌గన్నులయుం పన్ను తున్నట్లు; భారతసైన్యాలను దెబ్బతీయడానికి యీ ప్రాంతానికి టాంకులు ఫీల్డుగన్నుకూడ తీసుకొని వచ్చారని తెలుస్తున్నది.

చుషూల్, 1960లో చైనాకోరిన భారత భూభాగంలోచేరి వుండలేదు. పె కి ం గ్ రేడియో ప్రసారంచేస్తున్న వార్తలలోగూడ చుషూల్ భారతస్థావరమనే పేర్కొనబడుతున్నది. లడఖ్‌లో తాముకోరిన ప్రాంతాన్నంతటినీ చైనా ఆక్రమించుకున్న తర్వాత గూడ, వారి 1960 క్లెయిమ్ రేఖ రేఖను దాటి ఇటీవల యింకా భారతభూభాగంలోనికి చైనాసేనలు చొచ్చుకొనివచ్చివుండడాన్నిబట్టి చుషూల్‌ను చైనావారు ఆక్రమించుకోకుండా వదలిపెడతారనే హామీ ఎక్కడుంది? నేడోరేపో చుషూల్ చైనాసేనల ముట్టడికి గురిఅయినా ఆశ్చర్యకరం గాదు. చుషూల్‌గూడ మన చెయిజారిపోతే మొత్తం ప్యాంగాంగ్‌సరస్సు ప్రాంతమంతా చైనావారివశమై పోగలదు.

మనపై యుద్ధప్రకటనకు చైనా సంసిద్ధం

భారతదేశంతో దౌత్యసంబంధాలు తెగ త్రెంపులు చేసుకోవడానికి, మనపై యుద్ధం ప్రకటించడానికి చైనా సంసిద్ధమౌతున్నట్లు కనుపిస్తున్నది.

కలకత్తాలోని చైనా రాయబార (కాన్సల్ జనరల్) కార్యాలయంలో యీ నెల 6 తేది సాయంత్రం ర హ స్య ప త్రా లు తగులబెట్టివేయబడడంబట్టి, చైనా త్వరలో మ న తో గ ల దౌత్యసంబంధాలను తెగత్రెంపులుచేసుకొని, మనపై యుద్ధం ప్రకటించబోతున్నదనే అభిప్రాయం దృఢపడుతున్నది.

'జమీన్‌రైతు' దేశరక్షణ నిధి

గతవారం వరకు		రూ. 178-00
పి. శ్రీనివాసరెడ్డి	నెల్లూరు	1-00
ఎ. యస్. గోవిందస్వామి	,,	5-00
టి. ఎ. పద్మనాభరావు	,,	5-00
బి. స్వరాజ్యకుమారి	వాకాడు	1-00
పెద్దినేని రంగయ్యనాయుడు (పవటపాళెంగ్రామమునసబు – ఒకనెల జీతం)		31-00
ప్రజాసేవాసంఘం	నెల్లూరు	316-00
న్యూ రాజాకేఫ్	,,	5-00
పద్మా ఫ్యాన్సీస్టోర్సు	,,	5-00
కె. పరమేశ్వర మీనన్	,,	1-00
శ్రీ రమణవిలాస్ సిబ్బంది	,,	116-00
	కుల్లు	664-00

యుద్ధం: చైతన్యం

(4-వ పేజీతరువాయి)

అభ్యుదయకర మిత్రులను కోరడంలోనే దాగివుంది విద్రోహమంతా.

ఊటుకూరు సభ

6వ తేది రాత్రి శాసనసభ్యుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డి అ ధ్య క్ష త న కోవూరు తా॥ ఊటుకూరుగ్రామంలో చైనా దండయాత్ర నిరసనసభ జరిగింది. శ్రీ జి. సి. కొండయ్య చైనా దురాక్రమణ పూర్వాపరాలను పుష్కలంగా వివరిస్తూ మాట్లాడారు.

దేశరక్షణ నిధికి శ్రీ దశరథరామరెడ్డి గారిచ్చిన పిలుపునందుకొని శ్రీ దే వి రె డ్డి రామచంద్రారెడ్డిగారి పుత్రిక కుమారి శైలజ రు. 100/- నగదు, రెండు బ ం గా రు గాజులు; శ్రీ బిరుదవోలు కృష్ణారెడ్డి పుత్రిక కుమారి సరస్వతి నాలుగు బంగారుగాజులు దేశరక్షణ నిధికి విరాళమిచ్చారు.

అఖిలపక్షసభ

చైనా దురాక్రమణను నిరసించి, భారత ప్రభుత్వానికి ప్ర జా బ లా న్ని సమీకరింప చేయుటకు నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య 1 తేది నె ల్లూ రు లో ఒక అ ఖి ల ప క్ష సభ ఏర్పాటుచేసారు. శ్రీయుతులు ఆనం సంజీవరెడ్డి, ధనెంకుల నరసింహం, పైడా సుబ్బరామయ్యశెట్టి, బెజవాడ పాపిరెడ్డి, వెన్నెలకంటి రాఘవయ్య, ఎల్. వి. కృష్ణారెడ్డి, కొండయ్య గారలు ప్రసంగించారు.

బంగారు ధరలు

నవరెత్తు బంగారు	84-00
బంగారు నవర	87-00

గుంటూరు ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టులో

Sc. No. 535 of 1962.

పులుగ్యారు సాంబిరెడ్డి —వాది.

మెట్టు రామిరెడ్డి —ప్రతివాది.

యీ నెంబరు ప్రతివాదిమీద వాది పై నెంబరుసుబట్టి, ప్రామిసరీనోటుసుబట్టి దావా దాఖలుచేయగా యీ ప్ర తి వా ది కి సేవరు వ ర్తి కే ష ణ ద్వా రా నోటీసు నిమిత్తము 29-11-62 తేదికి వాయిదా వేసియున్నారు. గనుక పై తెల్పి న వాయిదారోజు పగలు 10 గంటలకు స్వయంగా పై కోర్టువారి యెదుట హాజరై ఆ క్షే ప ణ లు తెలుపుకో వలయును. లేనియెడల నీ పరోక్షమందు తీర్మానించబడును.

—యస్. వి. రామిరెడ్డి.
వాది అడ్వకేటు.

ఆస్థిమీద ప్రకటన

* * *

నెల్లూరు తా॥, అల్లీపురం గ్రామ కాపు రస్తురాలు వెంగలరెడ్డి సుబ్బరామిరెడ్డిభార్య కాంతమ్మ బందుమూలకముగా యావన్మందికి తెలియచేయుట యేమనగా:- నా భర్త వెంగలరెడ్డి సుబ్బరామిరెడ్డి నన్ను నిష్కారణముగా ఇంటినుండి తరిమివేసి, నాకు భరణం కట్టవలసిన బాధ్యతకులోనైనాడు. నా స్త్రీ ధనమైన షుమారు రూ. 2000/- కూడ తిరుగ యి వ్వ వ ల సి యు న్నా డు. ఆయనపై బాధ్యతలను ఎగవేయు దురుద్దేశ్యముతో తన హక్కు అనుభవములలో నున్న షెడ్యూలు దాఖలా ఆస్థిని దస్తవిరుద్ధముగా, మోసేకృత్యముగా ప రా ధీ న ము చేయదలచి ప్రయత్నములు చేయుచున్నారు. అట్లు పరాధీనములు చేయుటకు అ త ని కి అధికారము లేదు. ఎవరైనా అట్లు వారివద్ద పరాధీనము చేయించుకొన్న యెడల వారు ఆ బాధ్యతలకులోనై మాత్రమే భూ మి ని పొందగలరు.

షెడ్యూలు:- నెల్లూరు సబ్ రిజిష్టరులో చేరిన అల్లీపురం గ్రామములోని మా గా జీ నె 364 వ పట్టా దాఖలా:-

సర్వే నెం.	మొత్తం విస్తీర్ణంలో	రాబడు భాగం
337/ఎ-బి/1	1-56 లో	0-28
338/ఎ	0-68 లో	0-34
334/బి	1-51 లో	0-75½
343/డి-2/ఎ	0-15 లో	0-07½

—కుల్లు:- యె 1-45 ట్లు

ఇట్లు,
వెంగలరెడ్డి కాంతమ్మ

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

O. S. 439 of 48 E. P. 430 of 61

కొత్తూరు రాఘవయ్య —D. H. R.

1. తొట్టెంపూడి రామయ్యచౌదరి వగైరా —J. D. Rs.

తీర్పు రుణస్థులయిన: 1. తొ ట్టె ం పూ డి రామయ్యచౌదరి సాకిన్ - కాగుటూరివారి పాళెం 2. జామచర్ల దినవారయ్య, సాకిన్, మార్పునాయుడుపాలెం.

పైగా చెప్పబడిన వ్యాజ్యములో డిక్రీని పొందినవాడు అ యి న కొత్తూరి రాఘవయ్య మీ తాలూకు జప్తుకాబడిన స్థిరాస్థి యొక్క విక్రయమునకుగాను మనవిచేసుకొన్నాడు గనుక విక్రయప్రకటనయొక్క షరతులను నిర్ణయించుటకుగాను 21-11-62 తేది నుదర్శబడునని మీకుతెలుపడమైనది.

—పుప్పలపాటి సుబ్రహ్మణ్యంపంతులు.
డిక్రీహోల్డరు అడ్వకేటు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

E P. No. 225 of 1961.

N. Scs. No. 24 of 1959.

చెరుకుమూడి లక్ష్మీనరసింహం, అయితా రామయ్య అండ్ కో., —వాదులు.

పోలూరు అంకిరెడ్డి —ప్రతివాది.

యీ నెంబరు డిక్రీబాకీకిగాను షెడ్యూలు దా ఖ లా స్థిరాస్థిని 19-11-62 తేదిన పై కోర్టువారివల్ల యేలము వేయబడును.

నెల్లూరు రి॥ డి॥ ఇలాకా సూళ్లూరుపేట స॥ రి॥ లో చేరిన సూళ్లూరుపేట తా॥ తక్కెళ్లపాడు గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవము గల మా గా జీ నెం. 54 వ పట్టా సర్వే నె 148/8 రు, యె 0—17 సెంట్లు సర్వే నె 148/12 రు, యె 0—16 సెంట్లు

—కుల్లు:- యె 0—33 సెంట్లు భూమి. సర్కారుపాట రూ. 250/- లు.

— పి. ప్రభాకరశాస్త్రి.
వాదుల అడ్వకేటు.

ENQUIRIES SOLICITED

Damodar Factory Envelopes, Files & Stationary of Superior Variety and other Stationary.

Machinary Paints & Chemicals Ltd., (M. P. C. Brand)

Chanda Paints (P C C. Brand)

District Agents:

S. V. TRADERS,

17/195, Trunk Road (Up Stairs) Near Pogathota Post Office, NELLORE.

జమీన్‌రైతు
సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు ,, 6-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

విటా-అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని
శ్వేతకుష్ఠ ప్రదరము . బహు బాధలు . ముట్టుకట్టడము . నడుము నొప్పి . నిస్సత్తువ . ఋతుదోషములు మున్నగు స్త్రీల వ్యాధులకు ఘనమైన మందు.
6 కొన్నుల సీసా రూ. 2-50
12 ,, ,, రూ. 4-50
సి. ఆర్. గోపాల్,
ట్రంకురోడ్డు — నెల్లూరు.

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-17

బలవర్ధకలేహ్యం
(బంగారు చేర్చబడినది)
నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మున్నగు వ్యాధులకు.
20 రోజులకు రూ. 4/- పోస్టేజి - 125 నై.
సెంట్రల్ డ్రగ్ కంపెని.
ట్రంకురోడ్డు — నెల్లూరు.

ఎండ్రిన్
* * *
ఎండ్రిను దొరకదనే
భయం వనిలేదు
రైతులకు కావలసినంత కొడవలూరులో మా ఫ్యాక్టరీ వద్ద గాని - నెల్లూరులో మా ఆఫీసు వద్దగాని సరఫరా చేయగలము
ఆంధ్ర
బోరామిల్ కంపెనీ,
నెల్లూరు


పార్వతీపురం డి॥ ము॥ కోర్టులో
విజయనగరం డి॥ యం॥ సి॥ ఫైలు
So. 502 of 61. O.E.P. 309 of 62
బంగారు రామారావు అండ్ బ్రదర్సు Represented by the managing partner బంగారు నర్సింహారావు —డిక్రీహోల్డరు.
వంకా వన్నానయ్యవగైరా—J. D. Rs.
లాట్ నె 1 రు:- శ్రీకాకుళం జిల్లా, పాలూరు సబ్ డి॥ యిలాకా, పాలూరు మున్సిపాల్టీ, పాలూరుగ్రామంలో మెయిన్ రోడ్డుకు వుత్తరశ్రేణిని యున్నటు వంటిన్ని [తూ-వ] 15 మూరలు న్నూ [వు-ద] షుమారు 50 మూరలున్నూ అసెస్‌మెంటు నె. 2673 రు కలిగినటువంటిన్నీ రెండు పెంకుటిగదులు, నడువా రెండు పూరిల్లున్నూ వేలం యిస్తియారు షరతులు లోబడి 20-11-62 తేదిన వేలం కాబడును.
8-11-60 తేదిగల రూ. 4000/- లు హెచ్చుకు లోబడి సర్కారు వారి పాట రూ. 4000/- లు.
—వి. సీతారామమూర్తి. అడ్వకేటు.

డోను డి॥ ము॥ కోర్టులో
S. C. 82 of 57 E. P. 236 of 62.
కె. వి. శేషయ్య —వాది.
ఆర్. కె. నాగలింగయ్య —ప్రతివాది.
వేలం ప్రకటన:- ప్రతివాది తా॥ నూదావల్లె గ్రామంలోని S. N. 76/బి పై 3-34 రాసిన 7-12-62 తేదిన కోర్టులో వేలం వేయుదురు. సర్కారు సవాలు రూ. 250/- కావలసినవారు సవాలుచేయవచ్చును.
—యన్. కృష్ణమాచార్యులు.
వాది అడ్వొకేటు.

నెల్లూరు జిల్లా కోర్టులో
E. P. 1 of 62. O. S. 34 of 57.
అల్లారెడ్డి సుదర్శనమ్మవగైరా—డి॥ హో॥
వేలూరు సంజీవప్పనాయుడు—జె॥ డెటర్
యీ నెంబరు ప్రతివాదికి యిన్ని వర్యాయములు పిలుపునోటీసులు పోయినను వారి చేసుకొనక వృధా కాలయాపన చేయుచున్నందున సదరు ప్రతివాదికి యిష్తియారు మూలకముగా జారికాగలందులకుగాను 7-12-62 తేదికి వాయిదా వేయబడి యున్నది. కాన ఆక్షేపణలున్నవారు పైకోర్టుకు హాజరై తెలుపుకోవలయును.
—R. దశరధరామరెడ్డి—అడ్వకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు.





** పల్లెలు **
(3 వ పేజీ తరువాయి)

రద్దుచేయవలెనని విజ్ఞప్తిచేశారు. వారు మంచి వుద్దేశ్యముతోనే అడిగారు కాని పాలేరుకు ఈ దబ్బు చాలదు అనే సాకుతో నేరెళ్ల వాగుకు అనవసరము అని. దానిని రద్దు చేశారు. రెండూ ఖాళీఅయినవి. పాలేటికి నప్తాకర్ట్ సిమెంటు శ్లాబు వేయుటకు ముప్పయివేలు ఎస్టిమేషన్‌వేసి ఒకరికి కంట్రాక్టు యిచ్చారు. యిప్పటికి రెండు సంవత్సరములు అయినది. వారు పని ప్రారంభించనూలేదు. దానిని రద్దుచేసి వేరేవారికి యివ్వనూలేదు. ప్రజలుమాత్రము ప్రతిదపా ఈ వర్షాకాలమంతయూ యిక్కట్లు పాలగుచున్నారు. ఈ పని వెంటనే ప్రారంభించడం చాలా ముఖ్యము. మా కనిగిరి వచ్చుటకు గ్రాండ్‌ట్రంకురోడ్డు నుండి రెండేమార్గాలు వున్నవి- ఒకటి సింగరాయకొండనుండి, రెండవది ఒంగోలు నుండి. ఒంగోలు మార్గములో "ముసి" వున్నది. వర్షము కురిసినప్పుడు ఈ రెండు నదులుకూడా పొంగును. అప్పుడు కనిగిరికి బయటి ప్రపంచముతో సంబంధము పూర్తిగా తెగిపోవును. యితర లైనులలోగూడా అనగా ఈపాలేరు కనిగిరి నుండి నెల్లూరు వయా పామూరు లైనులో కూడా ఆటంక పరచును.

ఒంగోలు లైనులో "ముసి" మీద సింగరాయకొండ లైనులో పాలేరుమీద బ్రిడ్జీలు కట్టుట చాలా అవసరము.

, , ,

1-11-62 తేదీ నుండి తిరుపతి, శ్రీశైలం బస్సులు కనిగిరి మీదుగా నడవడం ఆగిపోయినది.

—వై. సంగయ్య.

రేపూరు ఉత్సవం

హైస్కూలులో ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం, పంచాయతీఅధ్యక్షుడు శ్రీ దేవిరెడ్డి లక్ష్మినారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది. హెడ్మాస్టరు శ్రీ పి. ధర్మయ్య మాట్లాడుతూ ఆనందంతో జరుపుకోవలసిన దినాన్ని, చైనాదురాక్రమణవల్ల, విచార వాతావరణంలో జరుపుకోవలసి వస్తున్నదని, దురాక్రమణ నిరోధానికి గ్రామస్తులు ప్రభుత్వానికి అండదండలుగా నిలవాలని సుడివారు. శ్రీయుతులు మెట్టుకూరు కృష్ణారెడ్డి, కె. వి. శేషయ్య, పి. చెంచురామయ్య, కె. రాజా గారలుగూడా వుపన్యసించారు. విద్యార్థి నాయకుడు శ్రీ కె. పి. రమణారెడ్డి వందనసమర్పణం గావించారు. —యం. కె. ఆర్.

అక్కంపేట ఆహ్వానసంఘం

రైల్వేస్టేషన్ బుకింగ్ ప్రారంభోత్సవ ఆహ్వానసంఘానికి శ్రీ అయితా ఆనంద కృష్ణయ్య ఎం. ఏ. అధ్యక్షుడుగా, శ్రీ బండారు మునికృష్ణయ్యగుప్త కార్యదర్శిగా ఎన్నుకోబడినారు. —బి. వి.

కావలి వధ్యశాల

స్లాటర్‌హౌస్ ప్రస్తుతం నివాస ప్రాంతంలోచేరి దుర్గంధంతో, పందులకు ఆలవాలంగా, అసహ్యంగా, అనారోగ్యకరంగా వుంటున్నది. దీనికి యెదురుగా కాలేజి హాస్టలుకూడా ఒకటున్నది. దీనిని వేరొకచోటుకు మార్చమని పంచాయతీబోర్డువారికి యెన్నోసార్లు విజ్ఞప్తి చేసాము. కాని వారు ఎలాంటిచర్యా తీసుకోలేదు. జిల్లాఆరోగ్యశాఖాధికారి దీనినొకసారి తనిఖీచేసి, దీనినిచ్చటనుండి మార్పించవలసిందిగా కోరుతున్నాము.

—ఒక న్యాయవాది.

సూళ్లూరుపేట నిరసనసభ

ఈనెల 4 వ తేది సాయంత్రం సూళ్లూరుపేటలో ట్రావెలర్సుబంగళా మైదానంలో పంచాయతీఅధ్యక్షులు శ్రీ వై. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి, జిల్లాపరిషత్ చేర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలు, చైనా దురాక్రమణవల్ల దేశంలోఏర్పడిన పరిస్థితులను గురించి విపులంగా వుపన్యసించారు.

శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, చైనా కమ్యూనిస్టుకిరాతకులను సరిహద్దుల నుండి గెంటివేసేవరకు విశ్రమించరాదని చెప్తూ, స్వేహాల్ప్రభుత్వానికి అన్నివిధాల సహాయపడాలని విజ్ఞప్తిచేశారు. ఎట్టిపరిస్థితులలోను కమ్యూనిస్టులను నమ్మవద్దని, వారిప్రచారానికి మోసపోవద్దని సుడివిరి.

బి. డి. ఓ. శ్రీ నరేంద్రనాథ్‌గారుకూడ సభలో వుపన్యసించారు.

—దూగంటి రామలింగం.

సమితులు
(3 వ పేజీతరువాయి)

జరిగింది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బండా రామచంద్రారెడ్డి జండా వందన గావించారు. హెడ్మాస్టరు శ్రీ వెంకటప్పయ్య, గ్రామసేవిక మాణిక్యమ్మ, గ్రామ సేవకుడు మహమ్మదాలీ, పంచాయతీ విస్తరణాధికారి, సమితి సభ్యులు శ్రీ బి. వెంకటయ్య, శ్రీ ఏ.దశరధరామరెడ్డి, శ్రీ గడి సుబ్బారెడ్డిగారలు యిందులో పాల్గొన్నారు. వల్లెపాలెం బాటిత్రవ్వకంలో రూ 300 ల విలువచేసే శ్రమదానం వని జరిగింది. ఆటలపోటీలు, బహుమతుల పంపకాలు సగైరా కార్యక్రమమంతాగూడా వుత్సాహంగా నిర్వర్తించబడింది.

, , ,

వావిగుంటపాళెం:- పంచాయతీరాజ్య దినోత్సవ సందర్భంలో శ్రమదానంద్వారా గ్రామప్రజలు చెరువుగండ్లు పూడ్చుకున్నారు. సాయంకాలం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దేవిరెడ్డి రఘురామరెడ్డి అధ్యక్షతన సభజరిగింది. మా గ్రామ రోడ్డుకు రూ 1500 ల విలువచేయు స్థలమును వుచితముగ యిచ్చుటకు, రూ 3500 విరాళంగా ధనం సమకూర్చుటకు తీర్మానించబడింది. ఈ పనిని 1963 మార్చిలోగా పూర్తిచేయుటకుగూడా గ్రామస్థులు కృతనిశ్చయులైనారు.

—డి. దామోదరరెడ్డి.

ముదివర్తి : ప్రాథమిక పాఠశాల ఆవరణంలో పంచాయతీరాజ్య దినోత్సవం జరిగింది. గ్రామసహకారసంఘ కార్యదర్శి శ్రీ వాకాటి జయరామగుప్త అధ్యక్షత వహించారు. శ్రీ బి. సంతానం, ప్రధానోపాధ్యాయుడు వుపన్యసించారు. చైనా దండయాత్రను నిరసిస్తూ, ప్రభుత్వానికి విరివిగా విరాళాలు పంపవలసిందిగా విజ్ఞప్తిగావించబడింది. —వెంకటసుబ్బయ్య

, , ,

ఈదగాలి:- సమితి ప్రాథమిక పాఠశాలలో జరిగింది. జండావందనము, ఊరేగింపు, ఆటలపోటీలు, సాయంకాలం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దువ్వూరు వెంకటరమణారెడ్డి అధ్యక్షతన సభ జరిగినది. వెంకటాచలం సమితి విద్యావిస్తరణాధికారి శ్రీ పెరుమాళ్లు, హెడ్మాస్టరు శ్రీ వి. కృష్ణమూర్తి రావుగారలు ప్రసంగించారు.

—బి. వి.

, , ,

నలదలపూరు:- మిడిలిస్కూలు భవనంలో, జిల్లాపరిషత్తు సభ్యుడు శ్రీ బత్తెన వీరనరసింహులునాయుడుగారి అధ్యక్షతన జయప్రదంగా జరిగింది. పెక్కుమంది ఉపాధ్యాయులు వుపన్యసించారు.

—ఒక సంఘార జర్నలిస్టు

రాపూరు:- పంచాయతీరాజ్య తృతీయ వార్షికోత్సవం, హైస్కూలు ఆవరణంలో జరిగింది. స్థానిక పంచాయతీఅధ్యక్షులు శ్రీ పిటూరి అంకిరెడ్డి పతాకావిష్కరణం చేశారు, ప్రభాత్ భేరి; 'పంచాయతీరాజ్ వర్ధిల్లాలి' అనే నినాదములతో, బ్యాండువాయిద్యములతో గ్రామోత్సవం నిర్వహించబడినది. బ్లాక్ ఆఫీసువద్ద మిఠాయిపంపకము జరిగినది. స్థానిక ప్రాథమికపాఠశాలలో 35మంది బీదవిద్యార్థులకు వుచితమధ్యాహ్న భోజనవసతి కార్యక్రమం ప్రారంభించబడింది. హరిజనహాస్టలును విద్యార్థులు పరిశుభ్రపరచారు.

చైనా రాక్షసులు

నిన్న మొన్నదాక అన్నదమ్ములవోలె
పలికి ప్రేమ చాల వొలకబోసి
సమరమనిరి నేడు చైనీయులను నమ్మి
మోసపోయినాము మొదట మనము.

పంచశీల మంత్రపఠనమ్ము గావించి
శాంతియనుచు కొంగజపముజేసి
మనల నిద్రబుచ్చి మరపించి మనపైని
దండయాత్రజేసె దానవుండు

తరిమికొట్టిరండి సరిహద్దులనుదాటి
చి వాళ్లి జాగుసేయకండి
భారతీయ వీరవరుల శౌర్యమ్మును
చూపవలయు రాక్షసులకు వేగ.

దెబ్బకె దయ్యముపారును
దబ్బునసురకండి వానిదర్పమణంచన్
దెబ్బకుదెబ్బయె న్యాయము
నిబ్బరముగ హద్దుదాట నెట్టుడువానిన్

భరతమాత కొంగుబట్టిలాగెడి సాహ
సమ్ముజేసెవాడు దావుమూడి
నీతి జాతిలేక నిప్పుతో చెరలాట
మాడవచ్చె వాడు మాడిచచ్చు.

మనలోని భేదభావము
లనుపూర్తిగ మరచిపోయి లక్ష్యము
చేరన్
జనపలె కటిబద్ధులమై
కనవలె విజయమ్ము రిపుల కడతేర్చ
వలెన్

—పచ్చిప రమణయ్య.

సాయంకాలం బ్లాక్ కార్యాలయ ఆవరణంలో జరిగిన సభలో పంచాయతీరాజ్ ప్రాముఖ్యతనుగురించి బి. డి. ఓ. శ్రీ వి. సత్యనారాయణగారు వుపన్యసించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ జి. రాజగోపాల్, రేంజి స్కూల్సు డిప్యూటీఇన్‌స్పెక్టరు శ్రీ యం. రంగారావు, స్థానిక మెడికల్ ఆఫీసరు డాక్టర్ జనవరాజు, బ్లాక్‌సిబ్బంది పాల్గొన్నారు.

, , ,

రాపూరుబ్లాక్‌లోని తలుపూరు, సైదాపురం గ్రామాలలో ఉత్సవములు జరిగినవి. వీధులు పరిశుభ్రపరచబడినవి.

కొమ్మిపాడు పంచాయతీవారు రేడియో సెట్టుకొనుటకు భవననిర్మాణమును ప్రారంభించారు. బడిపిల్లలకు ఉచితముగ పుస్తకములు పంపకం గావించబడ్డాయి.

వెంగంపల్లి:- మాధ్యమికపాఠశాల ఆవరణంలో పంచాయతీరాజ్ దినోత్సవం జరిగింది. పంచాయతీఅధ్యక్షుడు శ్రీ గుర్రం వెంకటశేషయ్య అధ్యక్షతన జరిగినసభలో పశువులడాక్టరు శ్రీ ఆర్.హరిగోపాల్‌సింగ్, మిడిల్‌స్కూలు హెడ్మాస్టరు, శ్రీ కొల్లిపర కోటినాగయ్య, పి. వెంకటేశ్వర్లు, సుబ్బరాజుగారలు పంచాయతీరాజ్ ప్రాముఖ్యతను గురించి ముచ్చటించారు. బాలబాలికలకు మిఠాయి పంచబడింది.

అనంతసాగరం:- గ్రామ యువజన సంఘం, పంచాయతీ ఆధ్వర్యమున జరిగిన తృతీయ పంచాయతీరాజ్ వార్షికోత్సవసభ జరిగింది. అనంతసాగరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టరు శ్రీ వి. దశరథరామరెడ్డి ఆధ్వర్యమున, బస్‌స్టాండునుండి పంచాయతీఆఫీసువరకు 50 గజముల మట్టిరోడ్డును గ్రామస్తులు శ్రమదానంతో నిర్మించారు. పంచాయతీరాజ్‌గురించి వుపన్యాసములుసాగాయి. పిల్లలకు మిఠాయి పంచబడింది. —వి. యల్. రెడ్డి.



★ అంతర్జాతీయ కమ్యూనిస్టుద్యమం నైతికంగా ధ్వంసమైపోయింది

★ మన తాటస్థ్యానికి భంగమేర్పడింది. దీనికి బాధ్యులు చైనా, రష్యాలే

★ అఫ్రికారాజ్యాల వైఖరి వింతగా వుంది. ఏం మనుష్యులు,ఏం దేశాలు,ఏం నీతి?

ఒక్క పెద్దతాకిడికి అంతర్జాతీయ కమ్యూనిస్టుద్యమం నైతికంగా ధ్వంసమై పోయింది. భారత క. పార్టీ చైనాదురాక్రమణను ఖండించింది. బ్రిటిష్ క- పార్టీ చైనాపక్షంగా పలికింది. క. మాతృభూమి (సెంబరు వన్) 'నైతికంగా' చైనారాజీ ప్రతిపాదనలను బలపరచి క్రెమ్లిన్‌దేశానికి సేవజేసింది; ఫ్రెండ్‌దేశానికి అందువల్ల సాయపడసాయంజేయదట.

ఇంతకూ సిసలైన కమ్యూనిస్టెవడు? క్రుశ్చెవ్, మావో, డాంగే, జ్యోతిబాసులేక గోపాలన్?

ఓ విద్యార్థిమిత్రులారా, ఇది పదలండా పిచ్చిమతం. ప్రపంచానికి నేటికప్రాపంచిక తత్వం కావలసియున్నది. కాని జవహర్ లాల్‌నెహ్రూ జరానలో పల్కినట్లు, అందరికీ విజయాన్ని చేకూర్చే విధానంగా అది రూపొందవలెను. కావున, పాత 'ఇజము' లను కట్టిపెట్టి, స్వతంత్రంగా ఆలోచించి, ఎవరికితోచిన త్రోవనవారు నడవండి. అది మీకూ, లోకానికీ అభ్యుదయకరం. మామాట నమ్మండి.

లేకుంటే, ప్రపంచానికి విషమపరిస్థితి వచ్చినప్పుడల్లా మీరు తికమకలోపడి వెర్రి వెంగళప్ప లనిపించుకుంటారు.

• • •

మన తాటస్థ్యానికి చైనాయుద్ధంవలన భంగం కలిగెట్టున్నది. దీనికి బాధ్యులు చైనా, రష్యాలు. ఎంతవరకు రష్యా, తదితర ఎర్రటిరాజ్యాలు, పార్టీలు ఇండియాను కాదని కేవలం చైనా వైపుకు మొగ్గవో అంతవరకు అంతమాత్రంగా తాటస్థ్యం ప్రతికివుంటుంది.

మనం అనవసరంగా కేవలం ఒక వైపుకు ఇప్పుడు మొగ్గుచూపితే, ఆయుధాల కోసం అడని చేసినట్లవుతుంది. ఇప్పటి మన నీతివల్ల అమెరికన్ల, తదితరుల ఆయుధాలు, రష్యన్లవద్దనుండి డెవలెప్‌మెంట్ కొరకు ఆర్థికసహాయం రాకపోవు. ఈ నీతిలో మార్పు మనవలన రాకూడదు. మనం నమ్మినవారి చర్యలవలన వస్తేరానీయండి. మనం తొందరపడకూడదు.

• • •

ఆఫ్రికా రాజ్యాల వైఖరి వింతగా వున్నది. మన క. పార్టీ నయమే!

ఈ దుర్గతికి హేతువు? పూర్వం మన విదేశాంగ రాజనీతి అమెరికా-రష్యాలనే పెద్దలుగా గుర్తించి, వాటిని దిక్కరియత్నం చేసింది. నాజర్, ఉంక్రుమా, టిటో వగైరాలు తటస్థరాజ్యాలను ఒక త్రాటిమీద కతలాం రమ్మంటే, మనం కొమ్మమీద కూర్చుని మాట్లాడినాము. ఇంకొక పక్క బ్లాక్‌గా కాకున్నా, ఒక బలవత్తరమైన ఉమ్మడిసాకరగా ఆఫ్రాసియా స్వతంత్ర, తటస్థరాజ్యాలు మార్షల్ టిటో సాయంతో సిద్ధంకావడానికి మనం సాయపడివుండ వలసింది. కాని అట్టిసద్బుద్ధి అనాడు మనకు కలుగలేదు.

పర్యవసానం టిటో సంప్రదింపులకు అనుకూలుడు. ఇతర ఆఫ్రికా తటస్థ స్వతంత్ర రాజ్యాలు చైనాతో విరోధమెందుకు అనే అభిప్రాయంలో వున్నవి.

మనం జరానలో చైనాపక్షత్వపు పరతాస్తును బలపరచినందుకు మన న్యాయబుద్ధిని ప్రశంసించక, కిన్యానాయకుడే మంటున్నాడో గమనించారా? 'ఇంతదెబ్బ తినిగూడా ఇండియాయే చైనా జరాన పక్ష్యాన్ని బలపరిస్తే, ఇక మాబోటివారికి చైనాతో జగడమెందుకు?'

మనం నిజంగా మహావిచిత్రమైన ప్రపంచంలో వుంటున్నాము. నమ్మినవారు చెడరని త్యాగయ్య గానంచేశాడు. నిజమే, దైవాన్ని నమ్మినవాడు చెడడు. కాని, మనుష్యులను నమ్ముకున్నవాడు చెడడని అనగలమా?

ఏంమనుష్యులు, ఏం దేశాలు, ఏంనీతి?

• • •

ఆఫ్రికాలో కొందరి నాయకులకు, సంస్థలకు చైనాద్రవ్యం లభిస్తున్నది. ఇది బహిరంగ రహస్యం. వారిదృష్టిలో చైనా దోషి కాకూడదు.

ఇదిట్లావుండగా, ఇండియా సహాయార్థం నిధి వసూలుకు పూనుకున్న ఆసియావారి మీద ఇతర ఆఫ్రికా వాసులకు (ఆదిమ ఆఫ్రికన్లకు) కోపం వస్తున్నదట. ఇంక వీ పోరాటాలకు సాయంగా ఇంత ఉత్సాహంగా వసూళ్ళుచేయరే, వీరు ఇండియాకు మాత్రం ఎంత ఉద్వేగంతో పని చేస్తున్నారో చూడండి అని రిమార్కులట!

భారతీయులెక్కడికివెళ్ళి ఎంత కృషి చేసినా, ఆయాదేశాలవారు వారిని దిక్కులేనివారినిగాచూచి వారిని బాధ పెట్టడమేతప్ప వారిని సరిగా చూడడంలేదు. మనకు స్వరాజ్యం రాకపూర్వం అదేగతి, వచ్చిన తర్వాత రమారమి అంతేగతి! బంకలో, అసీమను అంతవృద్ధి జేసినపుడట, లక్షలాదిమంది నిరాశ్రయులై పోయినారు! దేశరాహిత్యం వారికి ప్రాప్తించింది!

ఎప్పటికోమనకు నిజంగా బలమైన కేంద్రప్రభుత్వం వచ్చేదిక్కి...

• • •

చైనా రోగం ఆఫ్రికావాటి లాటిన్ అమెరికాలో ప్రవేశించి, క్యూబాలో పీఠం వేసుకున్నది.

అల్జీరియాలో అది ప్రవేశించినందునే పెద్ద గందరగోళమైనది. అల్జీరియాలో దాని ప్రవేశం కాకముందే పోరాటం అంతమైనది. లేకపోతే ఒకరాగాన అది ముగిసేదికాదు. అందువలన, క్యూబాకు చైనాజాడ్యం తగిలినప్పటినుండీ రష్యా మెళకువతో కథనడిపింది.

"నిన్ను ఎగవేసే 'చైనా భాయీ' లను కీలకస్థావరాలలోనుండి వెళ్ళగొట్టి, పూర్తిగా నీవే నాయకత్వం వహించు. నీ సింహాసనానికి ఇక అమెరికా దాడులను తరిమి కొట్టే సాధనాలను నీకిస్తాం" అని రష్యనాలు క్యూబానియంతయైన ఫిడెల్ కాస్ట్రోతో చెప్పినారు. కాస్ట్రో అహితవును పాలించెను; సాధన స్థావరాలు నెలకొనినవి.

అమెరికా ఈ సంగతి కనిపెట్టింది; అంతట రహస్యంగా సాధనాల నక్షయి, స్థావరాల నిర్మాణం జరిగింది. అమెరికా గూఢచారులు అది కనుగొన్నారు. వెంటనే 'బ్లాకేడ్' చేశారు అమెరికన్లు. అనమయానికి అపద్బాంధవునివలె తత్వవేత్త రస్సెల్ రంగంలోకి దూకినాడు. 'బ్లాకేడు'ను రస్సెల్ ఖండించడంతో తృప్తిపడి, జరాన పర్యవేక్షణలో స్థావరాలను పడగొట్టిస్తానని క్రుశ్చెవ్ వాగ్దానమిచ్చినాడు.

ఆ సమయంలో చైనావారు కాస్ట్రో భాయికి చెవిలోఊదినారు: 'చూస్తివా, మామాటవినేవారిని పదవులనుంచి తొలగించి, నీవు రష్యన్ల పాలబడినందుకు ఫలితమేమైనదో? నిన్ను మాటమాత్రం అడగక, రష్యన్ల స్థావరాలను పడగొట్టడానికి అమెరికన్లకు మాటయిచ్చినారు. క్యూబాపాలకు డెవరు, నీవా, క్రుశ్చేవా?' ఇంకేముంది, అగ్గి భగ్గుమన్నది.

కాస్ట్రో ఎదురుతిరిగాడు. జరాన కార్యదర్శీ, మిస్టర్‌థాంట్! దయచేసి వచ్చిన త్రోవనే నీవు, నీతనిఖీబృందం వెళ్ళవచ్చును. నన్నడగక, నాసీమలోని స్థావరాలను మీ పర్యవేక్షణలో తొలగింప చేస్తాడా క్రుశ్చెవ్? ఏమిటీవైపరీత్యం? అని క్యూబానియంత పల్కినాడు.

కాస్ట్రోను దక్కదిద్దడానికి మికోయాన్ సాహెబును మాస్కోనుంచి పంపినారు. ఈ పంక్తులువ్రాసే సమయాన మికోయాన్ మంత్రం పారిందీ లేనిదీ తెలియదు.

కాని, ప్రథమకోపం చల్లారగా, కాస్ట్రో దారికిరాగలడని అనుకుంటున్నారు.

• • •

ఇక పాకిస్తాన్ సర్దుకుంటుంది. తన 'రక్షణశ్రేణి' యజమానులు దానిని పిల్చి 'ఇక చాలించు నీ పిచ్చి బూరను' అన్నారు. దాసోహం అనకతప్పదు.

కాని, ఇందులోనూ మన అజాగ్రత్త, అశ్రద్ధ లేకపోలేదు. కొంతకాలంక్రితమే అయూబ్‌ఖాన్ ఇండియా-పాక్ సంయుక్త మిలిటరీ ఒప్పందంద్వారా సరిహద్దు రక్షణకు సిద్ధమని ప్రకటించినాడు. దానిని రాజాజీ, జయప్రకాశ్‌వంటి ధీరపురుషులు సమర్థించారు. కాశ్మీర్ సమస్యాసంబంధం లేకుండానే ఆ ఒప్పందానికి అయూబ్ సిద్ధమైనాడు. కాని, దూరదృష్టి లేమిచే మనం దానిని తిరస్కరించినాము. మెనన్‌గిరీతో బాధపడే రోజులలో ఇటువంటి పొరపాట్లెన్నో జరిగినవి. ఇక పోనీయండా సంగతి.

ఇప్పుడైనా మించిపడిలేదు. త్వరలోనే పాక్-ఇండియా సద్భావవైఖరి పునః ప్రతిష్ఠితమవుగాక!

చైనా యుద్ధం

(2-వ పేజీతరువాయి)

నది. తాను దెబ్బతినకుండ శత్రువును ఓడించడమే యీ కాలపు సమరమార్గము.

ఇక మన కర్తవ్యము

(1) యుద్ధభూమిలో అనేక కష్టములకోర్చుకొని వీరోచితముగ పోరాడుచుండే క్షతగాత్రులైన మన సైనికులకు రక్తదానమిచ్చి కాపాడవలెను. (2) విజయసంపాదనకై సైనికులుగా చేరవలెను. (3) యుద్ధవ్యయానికి రూపాయను రువ్వగా అర్పించవలెను. (4) నగరాలలోనక్కి ప్రజలలో భీతిని, అశాంతినికలిగించు పెకింగు(చీనా) తొత్తుల గుట్టు బయటపెట్టి విషపూరితమైన వారి రహస్యవదారాన్ని అరికట్టవలెను. చీనాను బహిరంగముగ సమర్థించుటకు సాహసించిన రణదివే, సుందరయ్య, జ్యోతిబాసు ముఠాను ఎముక్కాసవలెను. (5) అన్నిపార్టీలు గ్రూపులు ప్రత్యేకతలను చంపుకొని ఐక్యతాటిపైన నడువవలెను. భిన్నత్వాన్ని రగులుకొల్పే చర్యలను కట్టిపెట్టవలెను. దేశముంటేకదా పార్టీలుండేది. (6) సమ్మెలను, కానసధికారాలను, ఎదురీతలను తక్షణమే మానుకొనవలెను. కమ్యూనిస్టుదేశాలలో సమ్మెలకు తావేలేదు. (7) ఇదివచ్చినట్లు వస్తువుల ధరలను పెంచి శత్రువుకు లాభవపులో జనానికి అక్రమలాభపు మహాపాతకము. ఇట్టివారికి రష్యా, చీనాలలో కనీసశిక్ష ఉరిశిక్ష. (8) ప్రభుత్వోద్యోగులు ఈ క్లిష్టసమయములో కాఠిన్యాన్నివదులుకొని దయను, సైహావును కట్టిపెట్టి వినయాన్ని, లేదు అన్నమాటకు బదులు వీలున్నంతవరకు చూస్తాము అనే తమవైఖరిని పూర్తిగా మార్చుకోవలెను. (9) గాంధిగారు నిర్ణయించిన రూ 500 లకు మంత్రులు తమ జీతాలను తగ్గించుకొని కాననసభ్యులకు, ప్రభుత్వ ఉన్నతోద్యోగులకు మార్గాన్ని చూపవలెను. (10) సభలలోను, బజారులలోను, ప్రయాణములలోను, ప్రాంగణములయందు సత్యదూరమైన, పరుషమైన పెడవిచిరుదు ప్రసంగములను, బాధ్యతారహితమైన వాగ్వాదములను మానుకోవలెను. ధైర్యసాహస వాక్యములతో ప్రజలను ప్రోత్సహించవలెను.

మన ప్రధానమంత్రి చెప్పినట్లు విజయము మనదే. మలయాప్రధాని టుంకు అబ్దుల్‌రహిమాన్ నుడివినట్లు ధర్మము మనపక్కనేవున్నది. ఎన్నో బాధలనుభవించి స్వరాజ్యాన్ని సంపాదించిన మన మాతృదేవత దురాక్రమణగావించిన చీనాను వెలుపలికిగెంటింది, 44 కోట్ల భారతీయులకు విజయపరంపరలను సమకూర్చి చిరంజీవిగా వర్ధిల్లగలదు.

వందేమాతరం!

తెనాలి డి॥ ము॥ కోర్టులో

O. S. 131 of 60 E. P. 69 of 61

శ్రీ అగస్త్యేశ్వరస్వామివారి దేవస్థానం మామిళ్లపల్లి రిప్రజెంటెడ్ బైయిట్సు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. —డిక్రీహోల్డరు.

అంబటిసీతారామయ్యవగైరా —జె.డి.ఆర్.

వాదితరపు వేలపు ఆస్తివివరం.

గుంటూరు డి॥ వేమోలు సబ్ డి॥ మామిళ్లపల్లిగ్రామంలోని ప్రతివాద్లు తా॥ క్రింద **1st charge** గావుండి వేలంకావలస్ని ఆస్తివివరం:-

(1) డి. నె. 86/11 రు, యు 0-14 ట్లు మాగాణిభూమికి హద్దులు:- [తూ] కాల్వ [ద] అంబటి వెంకయ్య [ప] అంబటి వెరుపతిరాయుడు [ఉ] డిటో. ఈమధ్యస్థమైన యు 0-14 సెంట్లు మాగాణి. సర్కారుపాట రూ. 300-00 లు

(2) డి. నెం. 86/13 రు, **extent** యు 0-02 ట్లు మాగాణికి హద్దులు:- [తూ] కాల్వ [ద]యిక్కుర్తి వెంకయ్య [ప]అంబటి వెంకయ్య [ఉ] ప్రతివాదులు తా॥ భూమి. యీ మధ్యవస్తమైన యు 0-02 సెంట్లు సర్కారుపాట రూ. 30/- లు.

గుంటూరు డి॥ వేమోలు సబ్ డి॥ ఇలాకా వేటపాలెం గ్రామంలోని ప్రతివాదులు తా॥ డిక్రీక్రింద **1st charge** గావుండి వేలం కావలసిన ఆస్తి వివరం:-

(1) డి. నె. 319/6 రు యు 0-44 ట్లు మాగాణిభూమికి హద్దులు:- [తూ]ఇక్కుర్తి అన్నపూర్ణమ్మ [ద]కాల్వ[ప]పి. మంగమ్మ తా॥ భూమి [ఉ] పోలూరు వెంకటరెడ్డి తా॥ భూమి.యీహద్దులమధ్యస్థమైన యు0-44ట్లు మాగాణి. సర్కారుపాట రూ. 900/-లు.

(2) డి. నె. 323/3 రు యు 0-72 ట్లు మాగాణిభూమికి హద్దులు:- [తూ] ఆరవపల్లి పిరీకం. [ద] వడాల బాలయ్య [ప] సామ సుబ్బమ్మ[ఉ]అంబటి భూపతిరాజు యీమధ్యస్థమైన యు 0-72 ట్లు మాగాణి. సర్కారుపాట రూ. 1800/- లు.

—వేలంవాయిదా. 17-12-62

—కె. వి. ఆర్. మోహనరావు
డిక్రీహోల్డరు అడ్వకేటు.

ఇల్లు అమ్మబడును

★

నెల్లూరు మూలపేటలో రాజాగారివీధియందు నె. 79 రుగల యిల్లు అమ్మబడును. షుమారు 40 అంకణాల జాగాలో 30 అంకణముల యిల్లు, ఎలెక్ట్రిసిటీ, కొళాయి, దొడ్డి, అన్ని వసతులతోవున్నది. స్కూళ్లకు, కాలేజీకి, మార్కెట్టుకు దగ్గర, మెయిన్ రోడ్డులో వున్నది.

కె. జనకనందనసింగు,

79, రాజాగారివీధి-మూలపేట-నెల్లూరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P No. 147 of 1960.

Madurai S.C S. No. 393 of 47

సైదప్పపిళ్లె ... —వాది.

కె. యస్. యస్. హుసేనిబేగ్ వగైరాలు —ప్రతివాదులు.

ఈ నెంబరు 1 వ ప్రతివాది తా॥ యీ క్రింద వుదహరించిన స్థిరాస్తిని పై నెంబరు బాకీగాను 19-11-62 తేదిన పై కోర్టువారివలన యాలము వేయబడును.

—: షెడ్యూలు :—

నెల్లూరుటౌన్ 13 వార్డు చిన్నబజారు కూర్చు శ్రేణిలో ఖాజాపీరు దర్గాకు పడమరతట్టువుండే డోర్ నె 385 రు మిద్దె అంగడికొట్టుకు హద్దులు:- [తూ] ఖాజాపీరుదర్గా [ఉ] డోరు నె 386, 387 ర్లు గల కొట్లు, [ప] బజారువీధి, [ద] డోర్ నె 384 రు గల కొట్టు యీ హద్దులలోపల వుండే అంగడికొట్టు విస్తీర్ణం షుమారు 1½ అంకణములు యీ కొట్టులో ప్రస్తుతం పొమ్మెన సుబ్రహ్మణ్యం బాడుగకు వున్నాడు. యీ ఆస్తికి షుమారు 2 మాసములక్రితము **E. A. 361/61 over claim** దాఖలు కాబడి 1/10th భాగముకు **claim allow** చేయబడి వున్నది. యిందులో వదిలిన 1 వ ప్రతివాది హక్కుగల **9/10th share**. సర్కారుపాట రూ 3000/- లు.

—ఆర్.వి. కృష్ణమూర్తి వాదివకీలు.

బోడవరం డి॥ ము॥ కోర్టులో

O. S. 232 of 61 వాది:-
రాశి సింహాచలం మైనరు అయినందున తల్లి **Next friend** పార్వతమ్మ

O. S. 231 of 61 వాది:-
రాశి పార్వతమ్మ

సదరు రెండు నెంబరులలో ప్రతివాద్లు రాశి సింహాచలం వుర్ఫ్ కొండబాబు వగైరా

సదరు రెండు నెంబరులలో 3-వ ప్రతివాది కొమార చెల్లంనాయుడు అనువారికి.-

పై నెంబరులలో వాదులు ప్లయింట్లు పరిహారం రాబట్టే నిమిత్తమున్ను, ప్లయింట్లు షెడ్యూలు సవరణనిమిత్తమున్ను పిటీషన్ దాఖలుచేసెను. అందుకు ఆక్షేపణలు ఉన్నచో 20-11-62 తేదిన పగలు 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై మనవి చేసుకొనవలయును.

—భమిడిపాటి సాంబమూర్తి.
వాదుల అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

అసలు నెం. 100 ఆఫ్ 1962

కొండ్లపూడి యశోదమ్మ —వాది.

1. కొండ్లపూడి గోపాలరెడ్డి 2. డిటో ముద్దుక్రిష్ణారెడ్డి 3. డిటో ఏర్పరెడ్డి 4. డిటో పాపమ్మ —ప్రతివాద్లు.

ఈ ప్రతివాదులు యీ వాదికి యిచ్చు భరణమును ఆస్తికోరుతూ యీ నెంబరు దావా తెచ్చియున్నది. నోటీసుకుగాను 24-11-62 తేదీ వున్నది. కాన సదరు తేది 10 గంటలకు పైకోర్టుకుహాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలయును లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

—పి వి. రమణారెడ్డి. వాదివకీలు.

శివారెడ్డి పద్యాలు

ఉపాధ్యాయ సోదరులారా!

కత్తిసుత్తిసైన కర్రకావరమెక్కి
కల్లబొల్లి కైతలాగు క్రొవ్వుబట్టి
పొలిమేర్లమంతా పోట్లాటకొచ్చింది
యుద్ధమునకు దిగింది యూరకిరుక.

మనయిలాకమునిమి మన రాధకృష్ణయ్య
పిలిచినాడుమనల పెద్దకేసి
కలముమూలపెట్టి కత్తిబట్టండయ్య
అయ్యవార్లు, చైన అస్త్రరేఖం.

చాక అతినటిను చదవలయ్యోర్లంటె
రెక్కవెయ్యతంల వొక్కచేని
మాటుమెటిగియున్న మన శౌర్యధైర్యాలు
చాటుదాము పక్కమాటు ప్రజకు.

మంతా కలిసిమెలిసి మంచిగావుంటానె
కండకాలుత్రవ్వె కిందకింద;
పిండిగొట్టిదాని పిండమార్చేస్తాము
బయలుదేరిరాండి బళ్లమూని.

కీతిల్లు యమురు, అశని
పాతము మూర్చిల్లు న్యూక్లుబంతుల్లంటే;
ప్రేతలు రష్యా చైనా
మాతలదొకచెక్క దుమ్ముదులిపేశేస్తాం.

నచ్చిపోతెలనిలో సంగ్రామరంగంలో
చూకి, వెంట్నె స్వర్గలోకమెనది;
బ్రతికివైటందితె భారతీయులనేకు
గొడుగులట్టుతారు గొప్పపేరు.

పింకాయల్తో రోజా
తలకీకనగాయు, రెడ్డు తప్పనసరి, వో
నెలరోజులు తిరిగొస్తాం
పొలిమేర్లా మతిలిచేస్తాం పోతాంరండి.

కెనడి

పాతవిషయములను ప్రస్తావనకువెచ్చి
తిలిగిలిచదిని తెలటోపి
మందివద్దొ మనను మార్చుకుంటావేమొ
సంశయంగవుంది స్వామి కెనడి.

కోడెనాగుతోడ ఆడుకోలాడాము
అనుసరించినాము అనురకొట్టి
మోసపొయ్యినాము ముప్పొచ్చికూర్చుంది
మాకు సిచెదిక్కు మంత్రికెనడి.

అన్నివిషయముల్లో అంత గావున్నారు
అదిమంచి మాకు అమెరికన్ను
మరచిపోముదాన్ని మరికొత్త హెల్పిచ్చి
అదుకొమ్ము కెనడి అటయమివ్వు.

కమ్యూనిస్టుపార్టీ

కమ్యూనిస్టుపార్టీ కన్నీరువెదుతుంది
పత్రికల్లో వెయిలి ప్రతిదినమ్ము;
నాటుపురుగు దాన్ని నమ్మేందుకీల్లేదు
మాటచేంతెగాని మనసుమార్ల.

ఏమితోచడంల ఏలాగుచెయ్యాల్నొ
బోధపక్క పెద్దబాధగుంది
తల్లక్రిందులైంది తనస్థాను తపస్కీము
పైయిత్రైంది పాపం పెరిగిపొయింది.

పాపభీతివాస్తి వంచిక్ష నైహాలా
ముందుకొచ్చెపార్టీ అందువలన
శేశపోతెయిస్తా శేమారిపొయ్యేది
అంత్యమదియబొచ్చె ఆశయకల.

కమ్యూనిస్టుపార్టీ కాపైసలంటిల
యుద్ధనిధికి, మనకు వద్దశేర
వొంగసొత్తు పిల్లో దోచకొచ్చినసొత్తు
బూనికోర్లసొత్తు కూడదోయి.

ప్రజోద్యమం

(మొదటి పేజీకొరవ)

పరిస్థితికి సంబంధించిన మంత్రివర్గ ఉప సంఘము; మద్రాసు, పంజాబు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రులు; పదాతిదళాల, నౌకాదళాల, వైమానికదళాల-త్రివిధ అధిపతులు; రక్షణశాఖ కార్యదర్శి; మంత్రివర్గ కార్యదర్శి; మాజీ సేనానులు రాజేంద్రసింగ్‌జీ, కె. ఎ. యస్. తిమ్మయ్య, ఆర్. డి. కటారి, యస్. పి. పి. థోరట్‌గారలు; రక్షణశాస్త్ర పరిశోధన సలహాదారు డాక్టర్ సూరి భగవంతంగారలు; అనధికార ప్రతినిధులుగా శ్రీ దామోదరం సంజీవయ్య, అశోక మెహతా, శ్రీమతి ఇందిరాగాంధి, నవల్ థాతా, డి. యస్. కొఠారి ప్రభృతులు ఇందులోసభ్యులు.

జాతీయ రక్షణమండలి అవసరం కాదనలేము. దేశంలోని వివిధప్రాంతాల లోని యుద్ధకృషిని సమన్వయపరచి, ఒక కేంద్రసంఘం ఆధ్వర్యాన నడిపించడం ముఖ్యావసరం. ఇందులో శ్రీ కరియప్పను ఎందుకువదలివేశారో దురూహ్యంగావుంది. బృహత్తరమైన యీ జాతీయరక్షణ మండలి, మున్ముందు రాష్ట్రపతి అధ్యక్షతన ఏర్పాటు కాబొయ్యే ప్రజారక్షణ సంఘము, యుద్ధకృషికి బాగాతోడ్పడి, దేశరక్షణోద్యమాన్ని సమర్థవంతంగా నడిపించడానికి అవకాశమేర్పడగలదు.

కాని రక్షణవ్యూహాల రచనకు యుద్ధ నిర్వాహణకు యీ జాతీయరక్షణ సంఘం ఉపయోగం అంతగావుండబోదు. అందువల్ల ప్రస్తుత సేనాపతులు, మాజీసేనాధిపతులతోకూడి 'యుద్ధనిర్వాహణమండలి' ని తక్షణంఏర్పాటుచేయడంఎంతైనాఅవసరం.

దేశరక్షణనిధికి భూరివిరాళాలు

దేశరక్షణనిధికి యీ నెల 7 వ తేదివరకు నేరుగా భారతప్రభుత్వానికి రు. 1 కోటి 20 లక్షల నగదు, 1400 తులాలబంగారం చేరింది. స్టేట్ బ్యాంకులో జమకట్టిన విరాళాలు ఇందుతోచేరలేదు.

జాతీయ రక్షణనిధికి ఇంతవరకు ఆంధ్రలో రు. 15 లక్షలకుపైగా విరాళాలు వచ్చాయి. ఇవి ముఖ్యంగా ముఖ్యమంత్రికి సమర్పించబడిన, జిల్లాలలో సేకరించిన మొత్తాలు. ప్రధాని శ్రీ నెహ్రూకు నేరుగా పంపిన విరాళాలిందులో చేరిసట్లులేదు. మద్రాసు, ఒరిస్సాలతో పోల్చుకుంటే, ఆంధ్రప్రదేశ్ యింకా వెనుకబడివుంది. మద్రాసులో రు. 22 లక్షలకుపైగా నిధికి విరాళాలు సేకరించబడ్డాయి.

మాతృదేశరక్షణకు మహత్తరప్రజోద్యమం

జాతీయరక్షణనిధికి దేశంనలుమూలల నుండి, నగదు, బంగారం, నగలు ప్రవాహంగావచ్చి పడడము; శత్రునిర్మూలనానికి ప్రజలు ప్రదర్శిస్తున్న సమరోత్సాహము, తనను ముగ్ధుణ్ణిచేసినట్లు, జాతీయ అభివృద్ధిమండలిసమావేశసందర్భంలో ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ మహత్తర ప్రజోద్యమాన్ని సక్రమమార్గంలో నడపడం తక్షణావసరమైయున్నది. ఈ ప్రజోద్యమమే చైనాదురాక్రమణదారులకు నిజమైన సవాల్.

దేశంలోని నిరసన ప్రదర్శనద్వారా చైనా దురాక్రమణను నిరసించే ఉద్యమాలకు మున్ముందు స్వస్తిచెప్పి, యీ మహత్తర ప్రజోద్యమాన్ని ప్రయోజనకర మార్గంలో నడపవలసివుంది. ఈ చైనా దురాక్రమణ సమస్యను పరిష్కరించుటకు బోధ్పడమేగాక మున్ముందు దేశాభ్యుదయ కృషికి ఎంతో దోహదకారికాగలదు.

ప్రపంచ ప్రజావాణి

(మొదటి పేజీకొరవ)

రష్యా, ఇల్జీరియాల ధర్మోపదేశాలు

రష్యాకమ్యూనిస్టుపార్టీపత్రిక ప్రావ్దా-ఆదివారం మళ్ళీ ధర్మోపదేశాలుకుమ్మరించింది. దీనికి ఇల్జీరియా కమ్యూనిస్టుపార్టీ వంతపలికింది. చైనా భారత్‌లకు సరిహద్దుల విషయంలో సంఘర్షణ ఏర్పడినందుకు సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ అలెక్సీకొసిగిన్ విచారం ప్రకటిస్తూ, చైనా భారతదేశాల మధ్య విరోధానికి కారణం ఏమిటన్నింది దన్నిచెప్తూ, యుద్ధ విరమణను కోరుతూ చైనా భారతదేశాలు సరసమైన ప్రాతిపదికపై మంతనాలు ప్రారంభించాలని కోరారు. "సోదర" భారతదేశంపై జరిపిన దురాక్రమణను గురించి పల్లెత్తుమాటైనా అనకుండా, యుద్ధం ఆపివేసి, మంతనాలు జరపవలసిందని "మిత్ర" దేశానికి రష్యా సలహాయిస్తున్నది. అమెరికా, బ్రిటన్ వగైరా దేశాలనుండి భారతదేశానికి ఆయుధసామాగ్రి వచ్చిపడు తున్నందుకు రష్యా బాధపడుతున్నది. ఈ యుద్ధం భారతదేశంపై తెచ్చిపెట్టింది "సోదర" చైనా కాగా, అదన్యాన్ని అంగీకరించకుండా, చైనా - ఇండియాల మధ్య తగాదాను యింకా సామ్రాజ్యవాదులు వృద్ధిజేస్తున్నారని వాపోతున్నది రష్యా. "తను పెట్టదు, అడుక్కుతిననివ్వదు" అనే రష్యాధోరణి నమంజసంగాలేదు. మంతనాలకు భారతదేశం షరత్తుపెట్టకూడదట. ఇది రష్యా భారతదేశానికిచ్చిన "మిత్రుని" సలహా! దీనిని అంగీకరించదమంటే, చైనా పశుబలానికి భారతదేశం దాసోహమై, మసం చైనా చెప్పినట్లు వినాలనే దీని తాత్పర్యం. స్వాములారా! మీకొకదణ్ణం! మీ సలహాలు మాకొద్దు. మాత్రోవనమమ్ము పోనివ్వండి.

ఆయుధాలసరఫరా

అమెరికానుండి ఆయుధాలునింపుకొని ప్రతిమూడు నిముషాలకు ఒక విమానం భారతదేశంజేరుతున్నది. ఇంగ్లాండు పశ్చిమజర్మనీలనుండికూడ ఆయుధాలసరఫరానిరంతరం సాగుతునేవున్నది. కెనడా, బ్రిటన్లనుండి యుద్ధవిమానాలుకూడ భారతదేశానికి విశేషంగా చేరుతున్నవి.

ఈమాత్ర పరిణామాలదృష్ట్యా, శత్రువు (చైనా) క్రొత్తదురాక్రమణ జరుపకుండా నిరోధించేందుకు భారతసైనికదళాలకు అవకాశమేర్పడింది. అంతవరకైనాఎంతోమేలు కదా!

మీనన్ రాజీనామా

(మొదటి పేజీకొరవ)

తన రాజీనామాద్వారా ప్రజాభిప్రాయాన్ని మన్నించిన శ్రీ మీనన్‌కూడ అభినందనీయుడే.

శ్రీ కృష్ణమీనన్ అత్యంతప్రతిభావంతుడనుటలో ఎట్టిసందేహంలేదు. ఆయన అతివాద రాజకీయాలు, మార్క్సిస్టు భావాలతో మనకు నిమిత్తంలేదు. ఆయనదేశభక్తిని శంకించడం ధర్మంకాదు. ఆయనసేవలు మరొకరూపంలో దేశానికి లభించగలవనే ఆశించవచ్చు.

ఎండుగడ్డి అమ్మబడును

నా తోటాకు మహారు 6 వేల(ఆరువేల) మోపులుగల యెండుగడ్డి అమ్మకమునకు సిద్ధముగా వున్నది. కావలసినవారు యీక్రింది అడ్రసుకు వచ్చి మాట్లాడవచ్చును.

(బస్సురూటులోనే వున్నది)

జి. మార్కండేయనాయుడు,
చిట్టమూరుపోస్టు.
గూడూరు తాః - (వయా) నాయుడుపేట.

గూడూరు మునసబ్ కోర్టులో

O. S. No. 25 of 1962.

గంగపట్నం సుందరరామిరెడ్డి —వాది.
మల్లి అంకయ్య డి-3. వుప్పు వెంకయ్య [పుంప్] గయయ్య డి-4. వొల్లి పిచ్చివెంకయ్య డి-10. గుంటి పోలయ్య చనిపోయినందున వార్సు గుంటి వెంకయ్య డి-6. వగయిరాలు —ప్రతివాదులు.

మీ వగైరాలపై కనకు 6-1-61 తేది అగ్రిమెంటుక్రింద రావలసిన రు. 2130/-లకు వాది తెచ్చినదావా 17-11-62 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆరోజు మీరు హాజరై అన్సరు దాఖలు చేయనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.

I. A. /62, O. S 25/66 నెంబరున గతించిన 6-వ ప్రతివాది గుంటి పోలయ్య వార్సుగా గుంటి వెంకయ్య అను నిన్ను ఎందుకు వార్సుగా చేర్చకూడదో నీ ఆక్షేపణలను పైతేదిన తెలుపనంతట నిన్ను వార్సుగాచేర్చి, దావా తీర్మానించబడును.

—యమ్. సుబ్రహ్మణ్యఅయ్యర్,
వాదిప్లీడరు.

మదనపల్లె డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

S. C. No. 162 of 1962. E. P. No. 631 of 1962.

కాన్కర వెంకటాచలంశెట్టి ... ... —వాది.
(1) ముదినుదురు బయ్యన్న (2) ముదినుదురు లక్ష్మన్న —ప్రతివాదులు.

క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాదుల కుటుంబస్థిరాస్తిని పై కోర్టువారిమెదుట 11-12-62 తేది పగలు 11 గంః నుండి వేలము వేయబడును.

షెడ్యూలు:- చిత్తూరు డిః మదనపల్లె తాః బడికాయలపల్లి గ్రామములో ప్రతివాదుల కుటుంబ ఆస్తివివరము:-

డిః నెం.		యకరాలు	తరం.		యకరాలు	తరం.
(1) 212-4	కుప్ప	1-37	0- 9-0	$\frac{2}{3}$ భాగం	0-91	0- 6-0
(2) 212-5	,,	3-84	1-10-0	,,	2-56	1- 1-0
(3) 214	,,	4-11	1-12-0	,,	2-74	1- 3-0
(4) 1644	,,	3-73	3- 4-0	$\frac{1}{3}$ భాగం	1-91	1- 1-0
(5) 1643	,,	5-73	3- 4-0	,,	1-91	1- 1-0
				—కుప్పః-	య 10-03	4-12-0

ఇందు జమీనులున్నూ, ఫలవృక్షములు వగైరాలు సహా.

ముద్దిరెడ్డి సుబ్బరాయప్పకు 29-2-56 తేదిన రూ. 500/- లకు వడ్డీ నెల 1-కి 100-కి రూ. 0-8-0 ల ప్రకారం వడ్డీతో ఆయకం ఇందుకులోబడి.

(2) సదరు గ్రామం దాఖలా సె 1646 రు కుప్ప. యె 5-41 ట్లు తరం రూ. 3-0-0 లు $\frac{1}{3}$ భాగం యె 1-80 సెంట్లు తరం రూ. 1 0-0 లు. ఇందు జమీనున్నూ, చెట్లు సహా.

యుండుకు ఆ. సి. 1-1 60, 16-9-62 వరకు దాఖలు చేసినది.

ఆ. సి. ప్రకారం 29-2-56 తేదిన 1 to 5 ఐయిటములు 29-2-56 తేదిన రూ. 500/- లకు వడ్డీ నెల 1-కి 100-కి రూ. 0-8-0 లు ప్రకారము ప్రతివాదులవల్ల ముద్దిరెడ్డి సుబ్బరాయప్పకు 478 వాల్యూం, 98-వ పుట సె 852/56 దుగా ఆయకం యుండుకు లోబడి యీలము కావలెను.

— యస్. వి. వరదాచారులు - వాదిఅడ్వకేటు.

Classes are in full swing for '63 March.

P. U. C. & 7th Form.

Special classes to Suit all Students &

SEPERATE CLASSES FOR GIRLS!

You Can rely on

SRI VANI TUTORIAL COLLEGE,

51 Achari Street, Nellore (Estd: 1950)

for the High Standard of teaching based on years of experience.

Also best tution for

MATRIC: S. S. L. C; & 2 to 6 Forms.

All Groups — All Subjects

రవి స్పెషల్ కాఫీపొడి

వెండిలోటా బహుమతి పొందండి

మా 400, 200, 100 గ్రాముల కాఫీ పొడి పొట్లములలో కూపన్లను వుంచుతున్నాము.

400 గ్రాముల కూపన్లు 100 గాని - 200 గ్రాముల కూపన్లు 200 గాని - 100 గ్రాముల కూపన్లు 400 గాని యిచ్చినవారికి పెద్ద వెండిలోటా బహుమతి యివ్వబడును.

ప్రతివారు వాడుటకు అభిలాషపడుతున్న

రవి కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు :: నెల్లూరు

Edited, Printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.